Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 182 విశాఖపట్నం, 30 ఏప్రియల్ 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అమర్నాథ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, తేది 3-5-2023న విశాఖ జిల్లా పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, తతిదే ఛైర్మన్ వైపి సుబ్బారెడ్డి, భీమిలి శాసన సభ్యులు అవంతి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున లతో కలిసి శనివారం ఉదయం పరిశీలించారు. ముందుగా బుషికొండ వద్ద ఐటి హిల్స్, హిల్ నెంబర్ 4 ప్రధాన కార్యక్రమ స్థలం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్ల పై అధికారులు చేపడుతున్న పనులు పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో క్రుషి చేస్తుందని అన్నారు. వచ్చే నెల 3వ తేది న రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ పర్యటన లో భాగంగా బుషికొండ వద్ద ఐటి హిల్స్, హిల్ నెంబర్ 4 లో వైజాగ్ టెక్ పార్క్ కు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. రూ.14,634 కోట్ల తో 130 ఎకరాల విస్తీర్ణంలో 200 మెగా వాట్స్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే 5 నుండి 7 సంవత్సరాలలో పూర్తి స్థాయిలో ఈ సంస్థ నెలకొల్పి, ఇందులో 24,990 మంది కి ప్రత్యక్షం గాను, మరో 10,610 మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ డా.సీయం. త్రివిక్రమ్ వర్మ, మున్సిపల్ కమిషనర్ సి యం. సాయి కాంత్ వర్మ, డిసిపి లు, రెవెన్యూ అధికారులు, జివిఎమ్ సి జోనల్ కమిషనర్ లు, సిబ్బంది, వి యమ్ ఆర్ డి ఏ అధికారులు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం విజయోత్సవ సంబరాలు నిర్వహించి, ఈ కార్యక్రమం ద్వారా సాధించిన ఘనతల వివరాలు వెల్లడించిన ఆడారి ఆనంద్ కుమార్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం మధ్యాహ్నం 12 గం.లకు పత్రికా సమావేశం నిర్వహించిన శ్రీ ఆడారి ఆనంద్ కుమార్, ఛైర్మన్, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు సమన్వయకర్త, విశాఖ పశ్చిమ నియోజకవర్గం.,) ఏప్రిల్ 7 వ తేదీన, వైస్సార్ సీపీ రాష్ట్రవ్యాప్తంగా "జగనన్నే మా భవిష్యత్తు" పేరుతో మెగా పీపుల్స్ సర్వేను ప్రారంభించింది. ఇందులో 7 లక్షల మందిపార్టీ సైనికులు ప్రతి ఇంటిని సందర్శించి, పజలు కోసం, వారిపిల్లల భవిష్యత్తు కోసం ఎవరిని విశ్వసిస్తున్నా రనే అంశంపై పజలు అభిప్రాయాన్ని సేకరించారు.

సర్వే ప్రారంభమైనప్పటి నుండి నేటివరకు ఈ కార్యక్రమంలో 1.45 కోట్లకుటుంబాలు పాల్గొన్నాయి. జగనన్న పభుత్వా నికి మద్దతుగా 1.1 కోట్లకు పైగా మిస్డ్ కాల్స్ వచ్చాయని ప్రకటించడానికి మేము గర్విస్తున్నాము! ఆంధ్రప్రదేశ్ పజలు సీఎం జగనన్న పభుత్వా నికి చూపిన మద్దతు చారిత్రాత్మ కమేకాక, పజలు స్వచ్ఛందంగా వారిఅభిప్రాయాలు వ్యక్తం చేసిన గొప్ప కార్యక్రమం ఈ మెగా క్షేత్రస్థాయిలో వైఎస్సార్ సీపీ క్యా డర్ నిబద్ధత & పట్టుదలతో పని చేసిఈ సర్వేని పారదర్శకంగా నిర్వహించారు. ఈ అద్భు తమైన ఫలితాలతో దేశంలోని ఏ రాజకీయ పార్టీ చేపట్టలేని అతి పెద్ద పబ్లిక్ సర్వేగా జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్స్ సర్వే నిలిచింది.

కుల, వర్గ, రాజకీయాలకు అతీతంగా

(మిగతా 2లో)

హెచ్-1బీ వీసా లాటరీ సిస్టమ్‌లో మోసాలు.. హెచ్చరించిన అమెరికా

వాషింగ్టన్: హెచ్-1బీ వీసాదారుల ఎంపిక కోసం ఉపయోగించే కంప్యూటరైజ్డ్ లాటరీ సిస్టమ్‌లో మోసాలు జరుగుతున్నట్లు అగ్రరాజ్య అమెరికా గుర్తించింది. కొన్ని కంపెనీలు తమ విదేశీ ఉద్యోగులకు వీసాలు దక్కే అవకాశాలను పెంచుకునేందుకు ఈ లాటరీ వ్యవస్థను మోసగిస్తున్నట్లు తేలింది. దీంతో హెచ్-1బీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధునీకరించేందుకు అమెరికా ఫెడరల్ ఏజెన్సీ సిద్ధమైంది.

అమెరికా కంపెనీలు నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగులను నియమించుకునేందుకు హెచ్-1బీ వీసా అనుమతి కల్పిస్తుంది. టెక్నాలజీ కంపెనీలు దీనిపై ఆధారపడి ఏటా భారత్, చైనా వంటి దేశాల నుంచి వేలాది మంది ఉద్యోగులను నియమించుకుంటాయి. ప్రతి ఏడాది కొన్ని లక్షల మంది ఈ వీసాల కోసం దరఖాస్తు చేసుకోగా.. కంప్యూటరైజ్డ్ లాటరీ ద్వారా ఎంపిక చేసి అర్హులైన వారికి వీసాలు జారీ చేస్తుంటారు. ఈ లాటరీ ప్రక్రియలో కొన్ని కంపెనీలు మోసాలకు పాల్పడుతున్నాయని అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ గుర్తించింది. దీనిపై దర్యాప్తు ప్రారంభించినట్లు ఓ అసాధారణ ప్రకటన విడుదల చేసింది.

వీసాలను దక్కించుకునే అవకాశాలను పెంచుకోవడం కోసం కొన్ని కంపెనీలు ఒకే దరఖాస్తుదారు పేరుతో అనేక రిజిస్ట్రేషన్లను లాటరీలోకి ఎంటర్ చేస్తున్నట్లు తాము గుర్తించామని తెలిపింది. 2024 ఆర్థిక సంవత్సరానికి గానూ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఇటీవల చేపట్టగా.. అంతక్రితం పోలిస్తే పెద్ద మొత్తంలో దరఖాస్తులు వచ్చినట్లు యూఎస్‌సీఐఎస్ పేర్కొంది.

"హెచ్-1బీ వీసాల కోసం ఈ ఏడాది కంప్యూటర్ జనరేటెడ్ లాటరీలో ఏకంగా 7,80,884 దరఖాస్తులు వచ్చాయి. 2023 సంవత్సరానికి ఈ సంఖ్య 4,83,927గా ఉండగా.. 2022లో 3,01,447, 2021లో 2,74,237 మంది దరఖాస్తు చేసుకున్నారు. సాధారణంగా రెండు సందర్భాల్లో ఈ సంఖ్య అమాంతం పెరుగుతుంది. ఒకే లబ్ధిదారు ఎక్కువ సార్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పుడు లేదా ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకున్నప్పుడు ఈ సంఖ్య

(మిగతా 2లో)

DISTRICT MANAGERS
Visakha Samacharam
Telugu Daily
is looking for dynamic persons
Who can appoint
ADVERTISEMENT FRANCHISES
& STAFF REPORTERS
at all the major cities in combined
VISAKHAPATNAM,
VIZIANAGARAM,
SRIKAKULAM,
EAST and WEST
Godavari Districts.
Salary @ Rs.20,000/-
plus perks.
Call 8247526179.



(మొదటి పేజీ తరువాయిలు)

'జగనన్న మా భవిష్యత్తు' కార్యక్రమం విజయోత్సవ సంబరాలు నిర్వహించి, ఈ కార్యక్రమం ద్వారా సాధించిన ఫలితాలు వివరాలు వెల్లడించిన ఆకాశ్ అనిల్ కుమార్

నమాజులోని అన్ని వర్గాల పజలు స్వచ్ఛందంగా భారీస్థాయిలో పాల్గొన్నందున సర్వేకు అపూర్వ స్పందన వచ్చి ఉంది. నిష్పక్షంగా సాగిన ఈ సర్వేని నిర్వహించడం పజలను విశేషంగా ఆకట్టుకుంది.

పజలు నుంచి వచ్చి న మద్దతుకు రుజువుగా ఈ పజా మద్దతు పుస్తకం మీ ముందు ఉంచుతున్నాం. ఈ పజా మద్దతు బుక్లెట్స్ ను చూడండి. రాష్ట్ర పజలు వారిభవిష్యత్తు కోసం సీఎం.

జగన్ను మాత్రమ (విశ్వాసిస్తున్నా రని చెప్పడానికి ఇదేసాక్ష్యం.

ప్రతి నియోజకవర్గంలో విలేకరుల సమావేశం ద్వారా అత్యంత పారదర్శకమైన ఈ మెగా సర్వే ఫలితాలని ప్రకటిస్తున్నాం. సర్వేలో భాగంగా ఎన్ని కుటుంబాలను సందర్శించాము, ఎన్ని మిస్డ్ కాల్స్ వచ్చాయి వంటి సమాచారాన్ని పూర్తిగా వెల్లడిస్తాము.

ప్రస్తుతం రాష్ట్రంలో మా నమ్మకం నువ్వే జగనన్న నినాదం మారుమోగుతోంది. సీఎం జగనన్న మా పభుత్వం అవినీతి రహిత.. మధ్యవర్తులు లేని సంక్షేమ, అభివృద్ధి పభుత్వమని.. దీనికికారణం సీఎం జగనన్న తెచ్చి న సంస్కరణల ఫలితమే అని పజలు నమ్ముతున్నారు.

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, పజల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది.

'జగనన్న మా భవిష్యత్తు' మెగా పీపుల్స్ సర్వే ఫలితాలు.. మా పభుత్వ నిబద్ధతకు పజల నుంచి వచ్చిన ధృవీకరణ, సీఎం జగనన్న పైశ్వసనీయతకు రుజువుగా తాము భావిస్తున్నాం.

ఈ మెగా పీపుల్స్ సర్వే ఫలితాలు చూసివిపక్షా లకు షాక్ కొట్టినట్లయింది. పత్రపక్షాలు కంచుకోటలుగా భావించే ప్రాంతాల్లో కూడా పజలు పెద్దసంఖ్యలో వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలవాయి. అభివృద్ధి, సంక్షేమం విషయంలో వైఎస్సార్ సీపీన్యా యంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని చెప్పడానికి ఇది నిదర్శనం.

విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో -ముత్తం గృహాలు: సుమారుగా 85 వేల కుటుంబాలు.

సందర్శించిన గృహాలు: 75 కుటుంబాలు మిస్డ్ కాల్స్ : 4 వేలు. సీఎం జగన్ పై తమకున్న నమ్మకాన్ని స్వచ్ఛందంగా తెలియజేసినందుకు రాష్ట్ర పజలకు వైఎస్సార్.సీపీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది. అంతేకాకుండా ఈ సాహసోపేతమైన కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ క్యాడర్కు పత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. వేసవికాలం ఎండను కూడా లెక్క చేయకుండా ఈ కార్యక్రమాన్ని ఎంతో గొప్పగా నిర్వహించిన గృహ సారథులకు, సచివాలయం కన్వీనర్లకు, క్లస్టర్ కన్వీనర్లకు, అనుబంధ సంఘాల సభ్యులకు, సీనియర్ నాయకులకు, వార్డ్ అధ్యక్షులకు, మాజీ కార్పొరేటర్లకు, కార్పొరేటర్లకు పేరు పేరునా పత్యేక ధన్యవాదములు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీ జియ్యాని శ్రీధర్, కార్పొరేటర్లు శ్రీ గుండపు నాగేశ్వరరావు, శ్రీ బల్ల లక్ష్మణరావు, శ్రీమతి ముర్రు వాణి నానాజి, ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ శ్రీ కలిదిండి బద్రినాథ్, అనుబంధ సంఘాల సభ్యులు బాకీ శ్యాం కుమార్ రెడ్డి, వి. గోవింద్, పూండి మల్లేశ్వరరావు, పీలా మాధవి, జే సి ఎస్ క్లస్టర్ కన్వీనర్ పల్లా ఎర్నీ కుమార్, గేదెల మురళి కృష్ణ, పిల్లా కన్నబాబు, వార్డు

అధ్యక్షులు ఇన్చార్జిలు చుక్క ప్రసాద్ రెడ్డి, దొడ్డి కిరణ్, గునిశెట్టి శ్రీనివాసరావు, గొర్లి అప్పల స్వామి నాయుడు, అడారి శ్రీనివాసరావు, రేవల్ల సత్యనారాయణ, గులిగిందల కృష్ణ, దాడి సత్యనారాయణ, బీసెట్టి గణేష్, సోమదుల సురేష్, నమ్మి శ్రీను, సీనియర్ నాయకులు అంగ రాంపసాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వైయస్సార్సీపీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హెచ్-1బీ వీసా లాటరీ సిస్టమ్‌లో మోసాలు.. హెచ్చరించిన అమెరికా

పెరుగుతుంది. ఈ ఏడాది 4,08,891 మంది ఒకటి కంటే ఎక్కువ సార్లు లాటరీలో రిజిస్టర్ చేసుకున్నారు. గతేడాది ఈ సంఖ్య 1,65,180 మాత్రమే. కంపెనీలు తమ ఉద్యోగులకు వీసాలు రావాలనే దురుద్దేశంతో ఇలా ఎక్కువ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నాయి'' అని USCIS అని వెల్లడించింది. దీనిపై తాము దర్యాప్తు ప్రారంభించినట్టు పేర్కొంది. తప్పుడు సమాచారంతో దరఖాస్తులు చేసుకునేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

మరోవైపు, ఈ మోసాల ఘటనల నేపథ్యంలో తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆధునీకరించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు USCIS తెలిపింది. "మా వలస వ్యవస్థ, ఆర్థిక వ్యవస్థకు హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్ అత్యంత ముఖ్యమైనది. ఈ ప్రక్రియలో మోసాలు, దుర్వినియోగాన్ని తగ్గించేందుకు రిజిస్ట్రేషన్ విధానాన్ని మరింత బలోపేతం చేస్తాం'' అని USCIS వెల్లడించింది.

వార్డు అభివృద్ధి కొరకు కృషి చేయాలని వినతి

గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 87 వార్డు అభివృద్ధి కొరకు కృషి చెయ్యాలని కోరుతూ జీవీఎంసీ కమిషనర్ కి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,స్థానిక కార్పొరేటర్ బోండా జగన్నాధం వినతి పత్రం అందజేశారు. సిద్ధార్థ నగర్ నుండి వడ్లపూడి నిర్వాశిత కాలనీ లో ప్రవహించే ప్రధాన కాలువ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చెయ్యాలని, ఎన్టీఆర్ నగర్, గణేష్ నగర్, పాత వడ్లపూడి, కణితి నిర్వాశిత కాలనీలో కల్వర్టులు, కాలువలు, రోడ్లు అభివృద్ధి కొరకు కృషి చేయాలని ,ఈ సందర్భంగా కోరారు. ప్రధానంగా నిరుపయోగం గా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైన్ వ్యవస్థ ని వినయోగంలోకి తీసుకొని రావాలని, పంప్ హౌస్ నిర్మాణం మరియు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చెయ్యాలని కోరారు.

సికింద్రాబాద్ - విశాఖపట్నం మధ్య రైళ్లు రద్దు..!

సికింద్రాబాద్ - విశాఖపట్నం మధ్య పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ పరిధి దువ్వాడ స్టేషన్ లో జరుగుతున్న ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా రైళ్ల రాకపోక ల్లు అంతరాయం కలుగుతుందని అధికారులు ప్రకటించారు. ఈ లైన్ లో దురంతో తో సహా పలు ఎక్స్ ప్రెస్ రైళ్లను రైల్వే శాఖ రద్దు చేసింది. మర్రి కొన్ని రైళ్లను దారి మళ్లించింది. మరి కొన్ని పాక్షికంగా రద్దు చేసారు. రద్దు..దారి మళ్లించిన రైళ్ల వివరాలను అధికారులు వెల్లడించారు.

దువ్వాడ స్టేషన్ లో జరుగుతున్న ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా ఏడు రైళ్ల ప్రయాణ సమయాలను మారుస్తూ అధికారులు ప్రకటన చేసారు. 14 రైళ్లను పూర్తిగా, 8 పాక్షికంగా రద్దయ్యాయి. సికింద్రాబాద్ - విశాఖ దురంతో ఎక్స్ ప్రెస్ మే 6న, విశాఖ - సికింద్రాబాద్ దురంతో మే 7న రద్దయ్యాయి. విశాఖ - కాచిగూడ సూపర ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ మే 6,7 తేదీల్లో రద్దు చేస్తూ అధికారులు నిర్ణయించారు. నెల 29, మే 6 తేదీల్లో సికింద్రాబాద్ - విశాఖపట్నం ఎక్స్ప్రెస్, ఈ నెల 30, మే 7 తేదీల్లో విశాఖ - సికింద్రాబాద్ ఎక్స్ప్రెస్‌ను రద్దు చేస్తున్నట్లు పేర్కొంది.

అలాగే మే 5, 6 తేదీల్లో కాచిగూడ - విశాఖపట్నం, మే 6, 7 తేదీల్లో విశాఖపట్నం - కాచిగూడ రైలును నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. 6న బిలాస్‌పూర్ - తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలు, 6న సికింద్రాబాద్ - విశాఖ ఎక్స్‌ప్రెస్ రద్దు అయింది. గుంటూరు -విశాఖ మధ్య నడిచే రైలు ఈ రోజు నుంచి మే 7వ రకు సామర్ల కోట వరకే నడపనున్నారు.

అదే విధంగా విశాఖ - గుంటూరు మధ్య నడిచే (17240) ఈ నెల 30 నుంచి మే 8 వరకు సామర్ల కోట నుంచి బయలు దేరి గుంటూరు వస్తుంది. గుంటూరు నుంచి రాయగడ రైలు ఈ రోజు నుంచి మే 6వ తేదీ వరకు తుని వరకే నడపనున్నారు. అదే విధంగా రాయగడ నుంచి గుంటూరు వచ్చే రైలు ఈ నెల 30వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తుని నుంచి బయలుదేరుతుందని అధికారులు వెల్లడించారు.

జగనన్న హౌసింగ్ పనులను వేగవంతం చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ .మల్లికార్జున అన్నారు . శనివారం ఉదయం జగనన్న గృహ నిర్మాణ పథకం, మౌలిక సదుపాయాల కల్పన పై కలెక్టర్ తన ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, వీఎమ్ఆర్డిఏ ఇంజనీరింగ్ సిబ్బంది, హౌసింగ్ , జీవీఎంసీ, రెవెన్యూ , అన్ని లైన్ డిపార్ట్మెంట్లు తదితర జిల్లా శాఖల అధికారులతో వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ళ గ్రౌండింగ్ పనులు వేగవంతం చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలలో జగనన్న గృహ నిర్మాణ పథకం చాలా ముఖ్యమైన కార్యక్రమమని అన్నారు. లక్ష్యాల ప్రకారం పనులను చేయాలని మరియు కనీసం 50% ఇండ్లను మే 15వ తేదీలోపు బిఎల్ దశకు తీసుకురావాలని ఆదేశించారు. విశాఖ జిల్లాలో గృహ నిర్మాణ పథకంలో ప్రభుత్వం ద్వారా నిర్మించు ఇళ్ళ నిర్మాణాలు అధికంగా ఉన్నందున అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని , పిలైనంత తక్కువ సమయంలో లబ్ధిదారులకు ఇళ్లను నిర్మించి అందజేయాలని అన్నారు. రానున్న రెండు నెలల కాలం ఇళ్ల నిర్మాణానికి చాలా అనుకూలమైన సమయమని వర్షాకాలం ప్రారంభం కాకముందే పిలైనంతవరకు మేజర్ పనులు పూర్తిచేయాలని అన్నారు . భారీ వర్షాలకు లేబెట్లలో ఇళ్ల నిర్మాణానికి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణ సామగ్రి తగినంత స్టాక్ చేయాలని అన్నారు. ఎండాకాలం సందర్భంగా అన్ని లేబెట్ లలో నీటి సదుపాయ ఏర్పాట్లను పరిశీలించాలని అన్నారు. అన్ని ఫేజ్-1 గృహాలను లక్ష్యాల ప్రకారం మే 15 వ తేదీలోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ తో హౌసింగ్ పి డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఐఈటీఈ స్టూడెంట్స్ ఫోరం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): శనివారం ఉదయం యుసిఇకె ఈసిఈ విభాగం నందు ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఐఈటిఈ) ఆధ్వర్యంలో ఐఈటిఈ స్టూడెంట్స్ ఫోరం (ఐఎస్ఎఫ్)ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఐఈటిఈ కాకినాడ ఛాప్టర్ చైర్మన్& ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.బి.టి.కృష్ణ అధ్యక్షత వహించారు. ఐఈటిఈకి అనుబంధంగా ఐఎస్ఎఫ్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఐఎస్ఎఫ్ ప్రెసిడెంట్గా బి.అభిషేక్ రాజు, వైస్ ప్రెసిడెంట్లుగా వై.శాకేశ్ రెడ్డి, కె.దేవేందర్ రెడ్డి, కార్యదర్శిగా ఇ.శ్రీరామ్, కోశాధికారిగా ఎస్.వి.లక్ష్మణ్ కుమార్లను ఎన్నుకోవడంతో పాటు అనుబంధ కార్యనిర్వాహక సభ్యులను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా ఐఈటిఈ కాకినాడ ఛాప్టర్ చైర్మన్ డా.బి.టి.కృష్ణ ఐఎస్ఎఫ్ విధి విధానాలు, ఐఎస్ఎఫ్ యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

అనంతరం ఈసిఈ విభాగం అధ్యాపకులు, ఐఎస్ఎఫ్‌కు ఎన్నికైన నూతన కార్యవర్గం విసి ఛాంబర్ నందు గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారిని మర్యాదపూర్వకంగా కలవగా ఐఈటిఈకి అనుబంధంగా ఉన్న ఐఎస్ఎఫ్‌లో విద్యార్థులు చురుకైన పాత్ర పోషించాలన్నారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, యుసిఇకె ప్రిన్సిపాల్, ఈసిఈ విభాగాధిపతి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కూర్చున్న కొడాలి- నిలబడ్డ పేర్ని

రాజకీయ చిత్రాలు అంటే ఇవే మరి. అలా చాలా తమాషాలు జరుగుతాయి. నిన్నటి రోజు ఒకలా నేడు మరోలా ఉండడమే రాజకీయంగా చెప్పుకోవాలి. ఇక క్రిష్ణా జిల్లా రాజకీయాలను చూస్తే బందరు ఎమ్మెల్యే పేర్ని నాని వైసీపీ ప్రభుత్వంలో హైర్ బ్రాండ్ మినిస్టర్ గా మూడేళ్ల పాటు దూకుడు చేశారు. ఈ రోజుకీ కూడా ఆయన ఎక్కడా తగ్గే రకం కాదు.

ఆయన ప్రత్యర్థుల మీద ఎక్కు పెట్టే విమర్శలు వేసే సెటైర్లు అన్నీ కూడా భలే చిత్రంగా ఉంటాయి. నూటిగా గుచ్చేస్తాయి కూడా పవన్ మీద చంద్రబాబు మీద హైర్ బ్రాండ్ పేర్ని నాని వేసినన్ని పంచులు ఎవరూ వేసి ఉండరేమో. అలాంటి పేర్ని నాని నిలబడ్డారు.

ఆయన ఎవరి ముందు నిలబడ్డారో తెలుసా. ప్రస్తుత వైసీపీ మంత్రి. లేడీ హైర్ బ్రాండ్ అయిన ఆర్కే రోజా ముందు అన్న మాట. ఇదంతా ఎవుడు ఎలా జరిగింది అంటే రోజా ఉమ్మడి క్రిష్ణా జిల్లా ఇంచారి మంత్రిగా ఉంటున్నారు. ఆ బాధ్యతలతో ఆమె మచిలీపట్నం పర్యటనకు వచ్చారు.

మచిలీపట్నం అంటే పేర్ని నాని సొంత నియోజకవర్గం. ఇక ఆర్కే రోజాతో పాటు క్రిష్ణా జిల్లా మంత్రి జోగి రమేష్ కూడా ఉన్నారు. క్రిష్ణా జిల్లా మాజీ మంత్రి కొడాలి నాని కూడా వారితోనే ఉన్నారు. వీరంతా కలసి సరదాగా ఆఫీస్ ప్రాంగణంలోనే ఫోటో ఒకటి తీయించుకున్నట్లుగా ఉంది. అందరూ అక్కడ కూర్చున్నారు. కానీ చిత్రంగా పేర్ని నాని మాత్రం నిలబడే ఫోటో కు ఫోజులు ఇచ్చారు.

ఆయన కూర్చోవడానికి ప్లేస్ ఉన్నా ఎందుకో నిలబడ్డారు. పైగా లేడీ హైర్ బ్రాండ్ రోజా కూర్చుని ఉండగా తన ఆప్త మిత్రుడు కొడాలి నాని పైతం కూర్చుని ఉంటే పేర్ని నాని మాత్రం నిలబడడమే పొలిటికల్ ఫోటో స్టోరీగా చెప్పుకుంటున్నారు. దీంతో ఇది ఇపుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

నిజానికి పేర్ని నాని ఫ్యామిలీ టీస్ ని పెద్దగా పట్టించుకోరు అని అంటారు. ఆయన సరదాగా అందరితో ఉంటారు. పైగా అక్కడ అంతా వైసీపీ వారే ఉన్నారు. దాంతో ఆయన వైసీపీ ఫ్యామిలీలో ఎవరు ఎలా ఉంటే నేమి అనుకున్నారో ఏమో కానీ అలా వచ్చు నిలబడిపోయారు. అయినా సరే ఇది మాత్రం చర్చకు తావిస్తోంది. సీనియర్ మోస్ట్ నేత అలా నిలబడి ఉండడం మిగిలిన వారు కూర్చోవడం మాత్రం రాజకీయ చిత్రంగానే అంతా చూస్తున్నారు. దీని మీద ఎవరికి తోచిన వ్యాఖ్యానం వారు చేస్తున్నారు.

పంచాంగం

ఆదివారం 30-04-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
వైశాఖ మాసం

తిథి : శు. దశమి సా. 06.17
నక్షత్రం : మఖ ప. 02.17
వర్జ్యం : రా. 11.03 ల 12.47

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

కెరటాల్లో బాలుడు గల్లంతు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మధురవాడ ఐటి హిల్స్ ఎదురుగా బీచ్ లో మధురవాడ టైలర్స్ కాలనీ కి చెందిన రామప్రాణుని చరణ్ (15) కెరటాలకు మృతి చెందాడు. ఇటీవలే పదవ తరగతి పరీక్షలు వ్రాసిన చరణ్ అరుగురు స్నేహితులతో కలిసి బీచ్ కు వెళ్లినట్టు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆదివారం సైతం పాలిసెట్ దరఖాస్తుల స్వీకరణ : చదలవాడ నాగరాణి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో వివిధ కోర్సుల ప్రవేశానికి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష "పాలీసెట్ 2023'' కు ఆదివారం కూడా దరఖాస్తులు స్వీకరిస్తారని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ కమీషనర్, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణామండలి చైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. సెలవు దినం అయినప్పటికీ రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కళాశాలల్లో పాలిసెట్ దరఖాస్తు స్వీకరణ కేంద్రాలు యధావిధిగా పనిచేస్తాయన్నారు. మే 10 వ తేదిన ప్రవేశ పరీక్ష జరగనుండగా, ఏప్రిల్ 30 ఆదివారమే దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీగా ఉందని, ఎట్టి పరిస్థితులలోనూ పొడిగింపు ఉండబోదని పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరం కోసం పాలిసెట్ పరీక్ష వ్రాసేందుకు 10వ తరగతి / తత్సమాన పరీక్ష పాసైన విద్యార్థులు, 2023 ఏప్రిల్ లో పరీక్షకు హాజరైన విద్యార్థులు అర్హులన్నారు. ఓసి, బిసి అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు రూ. 400 కాగా, ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు రూ.100గా నిర్ణయించామన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు https://polycetap.nic.in యుఆర్ఎల్ ను, పూర్తి సమాచారం కొరకు http://sbtet.ap.gov.in యుఆర్ఎల్ ను చూడవలసి ఉందని, ఆన్ లైన్ లో సైతం అదివారం సాయంత్రం ఐదు గంటల వరకే అవకాశం ఉంటుందని చదలవాడ నాగరాణి వివరించారు.

సీనియర్ న్యాయవాది శ్రీనివాస సత్య నారాయణ ఇక లేరు

గాజువాక, (విశాఖ సమాచారమ్): సీనియర్ న్యాయవాది లింగంపల్లి శ్రీనివాస్ సత్యనారాయణ 54 గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మరణించారు. ఈయన గతంలో గాజువాక బార్ అసోసియేషన్ లో అధ్యక్షుడు గా పని చేశారు. ఆయన మృతి కి గాజువాక బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కె. వి. స్వామి, బి.వి.యం. కృష్ణ , గాజువాక బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెన్నెల ఈశ్వరరావు,మరియు సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు సంతాపాన్ని వ్యక్త పరిచారు .

బాబు, పవన్‌ల భేటీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలుగు దేశం పార్టి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుతో శనివారం భేటీ అయ్యారు. వీరు హైదరాబాద్‌లోని తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నివాసంలో సమావేశమై పలు అంశాలను చర్చించినట్లు తెలిసింది.

విశాఖ సమాచారమ్

ఆదివారం 30-04-2023

నిరుత్సాహంగా యువత విధానాలు

యువతరంలో అత్యధికుల మనోభావాలు, ఆలోచనా విధానాలు నిరుత్సాహభరితంగా ఉన్నాయి. చాలామందికి భవిష్యత్‌పై ఆశలు గాని, కలలు గాని ఉండడం లేదు. ఒక నిర్దిష్టమైన సంపాదన విధానాన్ని రూపొందించుకోలేకపోతున్నారు. అదే విధంగా తమలోని నైపుణ్యాన్ని గ్రహించి ఆసక్తికరమైన రంగంవైపు తమ ఆలోచనలను కేంద్రీకరించుకోలేకపోతున్నారు. గతంలో టైపింగ్, షార్ట్ హ్యాండ్ వంటి సాంకేతిక నైపుణ్యాలు అలవరచుకొని సులభంగా ఉద్యోగాలు సంపాదించేవారు. ఆ స్థాయి నుండి ఉద్యోగాలలో కష్టపడి పనిచేసే ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారు ఎందరెందరో ఉన్నారు. నేటియువతరం విద్యాభ్యాసంలో చూపుతున్న ఆసక్తిని ఆ విద్యను కార్యరూపంలోకి తీసుకువచ్చే అంశాలపై మళ్లించడంలేదు. ఫలితంగా ఎందరో ఇంజనీరింగ్ పట్టభద్రులు, ఇతర రంగాలలో ఉన్నత విద్యాభ్యాసం చేసినవారు ఎటువంటి నైపుణ్యం లేకుండా కేవలం తమ డిగ్రీకి మంచి ఉద్యోగం వస్తుందనే భ్రమలో కాలక్షేపం చేస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో అనేక చిన్న తరహా పరిశ్రమలకు, వాణిజ్య సంస్థలకు బుద్ధి కుశలత, నైపుణ్యం, ఏకాగ్రత కలిగిన యువతర అవసరం ఎంతైన ఉంది. వారు శిక్షణ ఇచ్చి పనిచేయించుకోవడానికి కూడా ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఇలాంటి ఉద్యోగాలలో కూడా 50శాతం యువత నిలబడటం లేదు. పడేపదే ఉద్యోగాలు మారుతూ స్థిమితం లేకుండా ప్రవర్తిస్తున్నారు. ఉన్నత విద్య చదివారు కదా అనే భావంతో తల్లిదండ్రులు కూడా వీరిని పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా ఎక్కువ మంది యువతీ యువకులు ఇంకా తల్లిదండ్రులపై ఆధారపడి జీవించడానికే ఇష్టపడుతున్నారు. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక, సామాజిక స్థితిగతుల దృష్ట్యా పిల్లలను ఇంటి వద్దే కాలక్షేపం చేయడానికి అంగీకరిస్తున్నారు.

నిరంతరం సోషల్ మీడియాలో మునిగి తేలుతూ, అప్పుడప్పుడు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుంటూ, అయిష్టంగానే ఇంటర్వ్యూలకు వెళుతూ చాలామంది యువతీ యువకులు జీవితకాలాన్ని వృధా చేసుకుంటున్నారు. తాము తల్లిదండ్రులకు భారంగా మారుతున్నామ, తమ అవసరాల నిమిత్తం అదనంగా తల్లిదండ్రులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నామ అనే భావన వీరిలో కానరావడం లేదు.

మధ్యతరగతి కుటుంబాలలో భార్య, భర్త ఇరువురూ పనిచేస్తూ సంతృప్తికరమైన ఆదాయాన్ని పొందుతున్న కుటుంబాల్లో ఆడపిల్లలు కూడా నిర్దిష్ట జీవన ప్రమాణాలను కోరుకోవడం లేదు. జీవితాన్ని తృణప్రాయంగా భావించి త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటూ వివాహితుల సహితం అసహనానికి లోనవుతున్నారు. ఫలితంగా భర్తలతో విభేదించి, పుట్టింటికి చేరి, ఏకాకి జీవితానికి అలవడుతున్నారు. నేటి యువతరం తన స్వయం సంపాదనను ధీమాగా భావించి పెళ్లైన కొత్తలోనే ఒకరిని ఒకరు అర్థం చేసుకునే సమయం తీసుకోకుండా తొందరపడి విడాకులు పొందుతున్నారు. వీరి ప్రవర్తన ఎందరో తల్లిదండ్రులకు గుండెకోతను మిగులుస్తోంది.

సుఖం అనే మత్తు నేటి యువతరాన్ని శారీరకంగా కష్టానికి దూరం చేస్తోంది. రోజు కూలీ చేసుకుని జీవించే వారు కూడా తమ పిల్లలను శరీర కష్టం చేయనివ్వకుండా ఉన్నత విద్య చదివించి ప్రయోజకులుగా చూడాలని ఆశపడుతున్నారు. వీరిలో సగం మంది మాత్రమే తమ ఆశలను సాకారం చేసుకోగలుగుతున్నారు. మిగిలిన సగం మంది పిల్లలను ఏమి అనలేక, వారికి సర్దిచెప్పలేక, వారి విలాసవంతమైన ఖర్చులను భరించలేక తల్లడిల్లుతున్నారు.

సామాజిక కార్యకర్తలుగాని, స్వచ్ఛంద సేవాసంస్థలు గాని ఇటువంటి యువతకు మనో విశ్లేషణ కార్యక్రమాలు నిర్వహించి వారిని పనిమంతులుగా మారేందుకు కృషి చేయాలి. తల్లిండ్రులు కూడా పిల్లలకు తమంత తాముగా కష్టపడి పనిచేసే అభివృద్ధిలోకి రావాలనే గుణాన్ని పడేపడే బోధిస్తూ కర్తవ్యాన్ని తెలియపరచాలి.

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda

ప్రాంతీయ స్ట్రెస్డ్ అసెట్ రికవరీ బ్రాంచ్, నాగపూర్
మైత్రీ విల్లోస్, రెండవ అంతస్తు, ఎంప్రెస్ మాల్ ఎదురుగా,
లోటస్ ఎలక్ట్రానిక్స్ సైన, సర్ బెజోంజి మెహతా రోడ్డు, నాగపూర్-440018

స్థిర ఆస్తుల అమ్మకపు విక్రయ ప్రకటన
"APPENDIX-IV-A [See proviso to Rule 6 (2) & 8 (6) & 9 (1)]
సెక్యూరిటైజేషన్ మరియు రీ కనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 6 (2) & 8 (6) & 9(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002తో చదవబడు అవకాశం ప్రకారం.

ఇందుమూలముగా యాచకుల్లకు సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత (లు), జామినుదారు (లు) మరియు హామీదారు (లు)కు మరియు కిందివివరించిన మేరకు మరియు తేదీలలో బ్యాంక్ ఆఫ్ బరోడా స్థిరాస్తి (లు) యొక్క అమ్మకం/విక్రయం కొరకు ఆన్‌లైన్ వేలం నిర్వహించబడుతుంది. వేలం ప్రక్రియ (లు) జరగబోయే ఆస్తి(లు)/ఆస్తుల(లు) యొక్క ఆర్థిక మరియు ఇతర వివరాలు మరియు బిడ్ పెంచేందుకు మొత్తము మరియు బిడ్ పెంచేందుకు కనీస మొత్తము మరియు బిడ్ పెంచేందుకు కనీస మొత్తము వేలం వేయబడును.

క్రమ సంఖ్య/ లాట్ నెం.	రుణగ్రహీత(ల)/ హామీదారు/ తనఖాదారుల యొక్క పేరు మరియు చిరునామా	స్థిరాస్తి యొక్క వివరము (తనఖాదారు/లు)	మొత్తం బకాయిలు	1. రిజర్వు ధర 2. ధరావతు 3. బిడ్ పెంచు మొత్తం	ఈ-వేలం తేదీ మరియు సమయం ఈ-వేలం ప్రారంభంకు సమయం మరియు సమయం	స్థిరాస్తి పరిచయపత్ర స్థితి (రిజర్వుతో/ వస్తువులేదు)	స్థిరాస్తి తనిఖీ తేదీ & సమయం
1	మెజర్స్ జోగ్ మా లామినేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ బాలా వైన్యార్డ్స్ అర్బన్ ఎసిఎ అర్బన్ (బేస్ బ్రాంచ్ ధరమ్ పేట్)	సర్వే నెంబరు 174/10(పార్టు), డోర్ నెం: 26-33-9/1, భూతల్ నగర్, రాజానగర మున్సిపాలిటీ యందు, చురగల్‌పుడి గ్రామము దెబ్బమ్మ జాల్లు నెంబరు 61, రాజానగర మండల్ జిల్లాలో మరియు తూర్పుగోదావరి జిల్లా (ఆంధ్రప్రదేశ్) పట్ల గల మొత్తం కొలతలతో నిర్మాణ వ్రతేతము 141.28 చదరపు మీటర్లు (అనగా 338 గజములలో నగర భాగము/282.568చదరపుమీటర్లు) నివాస స్థలము మరియు భవనమువరందరి మొదలే అంశన్లు (తనఖాదారులు) మిస్టర్ మరియు మిసెస్ అనంతలక్ష్మి వివరి	రూ. 7,42,03,019.00/- • వర్తించదగిన వడ్డీ మరియు ఇతర ఛార్జీలు	రూ. 69,65,000/- రూ. 6,96,000/- రూ. 25,000/-	30/05/2023 14:00:00 నుండి 18:00:00 వరకు	నిర్మాణము	26/05/2023 10:00:00 నుండి 17:00:00 వరకు

పూర్తి వివరములు, వరకలు మరియు విక్రయం యొక్క నియంత్రణల తొరకు పరిశీలించండి/డౌన్‌లోడ్ చెయండి వెబ్‌సైట్ లింక్ https://www.bankofbaroda.in-e-auction.htm and https://ibapi.in. మరియు కొత్తవారు తర్వాత అధికృత అధికారిని సంప్రదించండి మొబైల్ నెం: 8275971189/7772088987 (సంప్రదించవలసిన వ్యక్తులు పై పేర్కొన్న వ్యక్తి) తారిని సంప్రదించవచ్చును.

వివరణాత్మక వరకలకు & నియంత్రణలకు జస్ట్ స్కాన్ చేయండి

తేదీ : 30/04/2023
ప్రదేశము : నాగ్‌పూర్

గమనిక : ఈ ప్రకటన యందు ఏవైన లోపములు కనిపించినట్లయితే ప్రకటన యొక్క ఆంగ్ల మూలమునే సంచామనిలోచలెను.

అధికృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

రూ. 5,03,000 విలువైన సీసీకు జప్తే

కాకినాడ, (విశాఖ సమాచారమ్): పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణాబాటి రైస్ మిల్లులు, పెట్రోలు బంకులు తదితరాలు నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి శనివారం నిత్యవసరవస్తువుల చట్టం-1955, సెక్షన్ 6ఏ కింద ఏడు కేసులను విచారించి, సీజ్ చేసిన రూ. 5,03,000 విలువైన సరుకును ప్రభుత్వానికి జప్తు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ఓ ప్రకటనలో తెలిపారు. అదే విధంగా వంట గ్యాస్ సిలిండర్ల వ్యాపార అవసరాలకు వినియోగించిన దుకాణ యజమానిపై రూ. 10 వేలు జరిమానా విధించినట్లు వెల్లడించారు. ఈ మొత్తం పౌర సరఫరాల ఖాతాకు జమవుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై నిత్యవసరాల చట్టం-1955, సెక్షన్ 6 ఏ ప్రకారం కేసులు నమోదు చేసి, జాయింట్ కలెక్టర్ వారి కోర్టు ముందుంచుతారు. కేసుల్లో ప్రతివాదులను జాయింట్ కలెక్టర్ విచారించి.. తీసుకోవాల్సిన చర్యలకు, సీజ్ చేసిన సరుకులను ప్రభుత్వానికి జప్తు చేస్తూ ఉత్తర్వులు జారీచేస్తారు.

కన్నబాబును సత్కరించిన జార్జి క్లబ్ సభ్యులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లిలో ప్రసిద్ధి చెందిన వర్తక సంఘం ప్రసుతి అనుపత్రి కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా ప్రముఖ బెల్లం వర్తకులు, కోలపర్తి కన్నబాబును శనివారం క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ముందుగా వాకర్స్ క్లబ్ ఏవిపి డాక్టర్ డి డి నాయుడు క్లబ్ తరపున కన్నబాబును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు బుద్ధ కాశి, ప్రముఖ బెల్లం వర్తకులు పెంటకోట సుబ్రహ్మణ్యం, క్లబ్బు ఉపాధ్యక్షుడు చవితిన నర్సింగరావు, యోగా గురువు బిళెట్టి దొరమ్మ నాయుడు, దాడి బుజ్జి (వైజఫ్) జమ్ము సభ్యులు, యోగ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విశాఖలో కిడ్నీ రాకెట్ కలకలం.. పోలీసుల అదుపులో ఆస్పత్రి యజమాని

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖలో కలకలం సృష్టిస్తున్న కిడ్నీ రాకెట్ ముఠా వ్యవహారంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. బాధితుల నుంచి ఫిర్యాదులు తీసుకున్న విశాఖ క్రైం బ్రాంచ్ పోలీసులు.. బాధితులను ప్రేరేపించిన ముఠా సభ్యులు, అనుమతి లేకుండా చికిత్సలు చేసి వ్యవహారాన్ని నడిపించిన వైద్యులను ఒక్కొక్కరిగా అదుపులోకి తీసుకుంటున్నారు. ఈ ఆపరేషన్లు చేసిన ప్రైవేటు డాక్టర్ ఒక కార్పొరేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సెల్‌ఫోన్ స్విఛ్ ఆఫ్ కావడం.. ఆయన కాకినాడలో ఉన్నారన్న సమాచారంతో రెండు ప్రత్యేక బృందాలు అక్కడికి వెళ్లి గాలిస్తున్నాయి.

దర్యాప్తులో భాగంగా విశాఖ సీసీఎస్ డీసీపీ ఆనందరెడ్డి నేతృత్వంలోని బృందం.. ముఠా సభ్యులు కనకరాజు, క్రిన, ఇలియానాతో పాటు మరికొంత మందిని ప్రశ్నిస్తున్నారు. వీరి నుంచి సమాచారం రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. బాధితులను ట్రాప్ చేయడం నుంచి మొదలు.. వారికి కిడ్నీ ఆపరేషన్లు చేసే వరకు జరిగిన క్రమంపై పోలీసులు ఆరాతీస్తున్నారు. పెందుర్తిలోని తిరుమల ఆస్పత్రిలో కిడ్నీ శస్త్ర చికిత్సలు జరిగాయని ప్రాథమికంగా నిర్ధారణ కావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తిరుమల ఆస్పత్రి యజమాని డాక్టర్ పరమేశ్వరరావును అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు, ఒంటరి మహిళలు, పేద కాలనీలకు చెందిన వారినే ఈ ముఠా టార్గెట్ చేసుకున్నట్లు తెలుస్తోంది. వారి అవసరాలను ఆసరాగా తీసుకొని కిడ్నీ తీసుకోవడం లేదా అద్దె గర్భం దాల్చడానికి అంగీకరిస్తే పెద్ద మొత్తంలో డబ్బు ఇస్తామని వారికి ఆశ చూపించినట్లు సమాచారం. అవయవదానం చేసేందుకు పాటించాల్సిన అధికారిక ప్రక్రియను పాటించకుండా దొంగ పత్రాలు సృష్టించి అనధికారికంగా శస్త్ర చికిత్సలు చేయిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఎంత మంది బాధితులు ఉన్నారు?ఈ ముఠా సభ్యులు ఏఏ కాలనీలపై దృష్టి పెట్టారు? ఎవరెవరిని సంప్రదించారు? అనే కోణంలో పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. బాధితులు కూడా పెద్ద సంఖ్యలో ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఫించనుదారులకు ఈకేవైసి తప్పనిసరి

విజయనగరం: ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ఫించనుదారులందరు ఈకేవైసి తప్పనిసరిగా చేయించు కోవాలని జిల్లా ఖజనా మరియు లెక్కల అధికారి ఆర్.ఎ.యస్. కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంతవరకు లైఫ్ సర్టిఫికేట్లు సమర్పించని ఫించనుదారులు తక్షణమే సంబంధిత ఉప ఖజనా అధికారి వారికి సమర్పించాలని కోరారు. ఈకేవైసి కూడా ఫించనుదారులు తక్షణమే హెర్బ్ యాప్ సహాయంతో గాని, సంబంధిత ఉప ఖజనా కార్యాలయంనకు నేరుగా సంప్రదించి వారియొక్క సి.ఎఫ్.ఎమ్.ఎస్. ఐడికి ఈకేవైసి చేయించుకోగలరని కోరారు. ఫించనుదారులు తమ యొక్క సిఎఫ్ఎంఎస్ ఐడి, ఆధార్ కార్డు మరియు ఆధార్ నెంబర్ కు అనుసంధానమైన మొబైల్ పట్టుకుని ఈకేవైసి చేయించుకొనుటకు సంబంధిత ఉప ఖజానా కార్యాలయ అధికారిని సంప్రదించవలసినదిగా కోరారు.

ఇకపై అన్ని ఫించను సంబంధించిన ప్రభుత్వ లావాదేవీలను సరిచూచుకొనుటకు ఫించను లాగిన్ ఒటిపి ద్వారా మరియు భద్రతకు ఈకేవైసి తప్పనిసరన్నారు. ప్రతియొక్క ఫించనుదారుడు, వారియొక్క ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబరు చాలా కీలకైనదనది తెలిపారు. ఇకపై ప్రతి లావాదేవి ఈ నెంబర్ కే సందేశం/ఒటిపి రూపములో వచ్చును గనుక తగు జాగ్రత్త వహించగలరని ఫించనుదారులకు శ్రీ ఆర్.ఎ.యస్.కుమార్ తెలిపారు.

పార్లమెంట్ మాజీ సభ్యులు ఎస్. పి. వై. రెడ్డి వర్ధంతి (ఏప్రిల్ 30)



ఎస్.పి.వై.రెడ్డి భారతదేశం యొక్క 16వ లోక్ సభ సభ్యుడు. అతను ఆంధ్రప్రదేశ్ నంద్యాల నియోజకవర్గమునకు ప్రాతినిధ్యం వహించారు. ఆంధ్రప్రదేశ్ ఆధారిత నంది గ్రూప్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు, అధినేత వీరు ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా అంకాలమ్మగూడూరు గ్రామంలో 1950 జూన్ 4 న జన్మించారు . ఈయన %చీ౫% వరంగల్ నుండి మెకానికల్ ఇంజనీరింగ్ లో బ్యాచిలర్ పట్టా పొందారు . ముంబై ఆధారిత భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (భారతదేశం యొక్క ప్రీమియం న్యూక్లియర్ సైనిలిటి) లో చేరారు . 1977లో సైంటిఫిక్ ఆఫీసర్ యొక్క స్థానం నుండి నిష్క్రమించారు . 1979లో ఒక ప్లాస్టిక్ కంటైనర్ల ఉత్పాదక ప్లాంట్‌ను నెలకొల్పారు . తరువాత, అయన తన సంస్థ యొక్క కార్యకలాపాలను వైవిధ్యపరచారు , 1984లో నంది పైపుల పేరుతో పీవీసీ పైపుల తయారీ రంగంలోకి దిగారు . తరచుగా ఈయన నిర్వహించే ఉన్నత చర్యల ద్వారా నంద్యాల ప్రాంతంలో బాగా గుర్తింపు పొందారు . వీరి రాజకీయ జీవితం బిజెపితో ప్రారంభమయింది. బిజెపి తరపున 1991 ఎన్నికల్లో నంద్యాల లోక్‌సభ నియోజకవర్గానికి పోటీచేయగా భారీ తేడాతో ఓడిపోయారు . 1999 అసెంబ్లీ ఎన్నికలలో నంద్యాల, గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గాల రెండింటికీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు . ఈ సమయంలో అయన నంద్యాలలో స్వల్ప తేడాతో ఓడిపోయారు . 2000లో కాంగ్రెస్ తరపున పురపాలక ఛైర్మన్ అభ్యర్థిత్వానికి టికెట్ పొంది రికార్డ్ మెజారిటీ సాధించారు . 2004లో ఈయన నంద్యాల నుండి పార్లమెంటు సభ్యునిగా పోటీ చేసి లక్ష మెజారిటీ సాధించారు . 2009లో మరోసారి ఇదే నియోజకవర్గం నుండి గెలిచారు . ఈయన 2014 లో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి 1.08 లక్షల మెజారిటీతో నంద్యాల నుండి పార్లమెంటు సభ్యునిగా మూడోసారి గెలుపొందారు. గెలుపొందిన అనంతరం టిడిపి లో చేరారు . 2019 సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ నుంచి నంద్యాల సీటు ఆశించి భంగపడ్డ వీరు జనసేన పార్టీలోకి చేరారు . జనసేన పార్టీ తరపున నంద్యాల నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. ఆయన 2019 ఏప్రిల్ 30 న మరణించారు .

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

వేసవిలో పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలి

రాపికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో సెలవుల్లో విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు తెలిపారు. మండలంలో కనసుంట ఎంపీ యూపీ పాఠశాల లో శుక్రవారం ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ వేసవి సెలవులు కారణంగా విద్యార్థులను విచ్చలవిడిగా వదిలి వారి భవిష్యత్తును పాడు చేయవద్దని ఆయన కోరారు. ప్రతిరోజు ఈ ఏడాదిలో నేర్చుకున్న పాఠాలను ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పుస్తకాలు తీసుకొని చదువుకునేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. అలాగే రానున్నది ఎండాకాలం కాబట్టి విద్యార్థులు ఎండల్లో ఎక్కువగా తిరగకుండా చూడాలని అలాగే చెరువులు వాగులు వద్ద కు వెళ్లకుండా చూడాలిఅన్నారు. గత రెండేళ్లలో కరోనాతో విద్యార్థుల చదువు వెనకబడిన విషయం అందరికి తెలిసిందేనన్నారు. తిరిగి ఇప్పుడిప్పుడే విద్యార్థులు ఒక గాడిలో పడి మరల తిరిగి గుణాత్మకమైన విద్యను అందుకున్న సమయంలో తల్లిదండ్రులు వారిపై అశ్రద్ధ వహించరాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య పైన తల్లిదండ్రులు కూడా వహించలేని పూర్తి బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు తీసుకోవడం జరిగిందన్నారు .పాఠశాలలో చేరిన దగ్గర నుంచి ఉన్నత చదువులు చదివే వరకు పూర్తిస్థాయిలో ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందన్నారు .అలాగే వారికి నాణ్యమైన గోరుముద్ద , విద్య కానుక, అమ్మవడి, జగనన్న విద్య దీవెన, జగనన్న విద్య వసతి మొదలగు పథకాలు ప్రవేశపెట్టి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎంతో మేలు చేస్తున్నారన్నారు. పిటిన్నిటిని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరలా తిరిగి జూన్ 12న పాఠశాలలు తెరవబడతాయని అన్నారు .అప్పటివరకు విద్యార్థులు నేర్చుకున్న చదువును వృధా కాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ ప్రగడ నాయుడు బాబు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాదు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ జగదీష్‌కు మరో పదవి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం జిల్లా ప్రధాన న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్, సీనియర్ న్యాయవాది కాండ్రేగుల జగదీశ్వర రావుకు మరో పదవి లభించింది. ఆయన్ను ఒకటో అదనపు జిల్లా జడ్జి కోర్టు నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్‌స్టెన్సెస్ (ఎన్డీపీఎస్) కేసుల్ని వాదించేలా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఇంచార్జి లా సెక్రటరీ సత్య ప్రభాకర్ ఈ మేరకు ప్రొసీడింగ్స్ కూడా విడుదల చేశారు. జిల్లా ప్రధాన న్యాయస్థానంలో ఉన్న సెషన్స్ కేసులతో పాటు ఒకటో అదనపు జిల్లా జడ్జి కోర్టులో నిషేధించబడిన మాదక ద్రవ్యాలు (డ్రగ్స్, గంజాయి కేసుల్లో ప్రభుత్వం తరపున జగదీష్ వాదించనున్నారు.

25ఏళ్ల నుంచీ ప్రాక్టీస్ : జగదీష్ సుమారు 25ఏళ్లగా జిల్లా కోర్టులో న్యాయవాదిగా అనేక సివిల్, క్రిమినల్ కేసుల్లో వాదిస్తున్నారు. అంతే కాకుండా 2017-18లో విశాఖపట్నం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా, 2007-08లో కోశాధికారిగా ఎన్నికై బార్ అసోసియేషన్‌కి సేవలందించారు. జగదీష్ నియామకం పట్ల విశాఖ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతపల్లి రాంబాబు, ప్రధాన కార్యదర్శి పైలా శ్రీనివాసరావు, సీనియర్ న్యాయ వాదులు జి. మహేశ్వర రెడ్డి, శిష్టా వాసు, వైద్యుల రవీంద్ర ప్రసాద్, బెవర నత్యనారాయణ, పి.వి.రెడ్డినాయుడు, కర్రి ఆదిబాబు, ఎల్లపు వేణుగోపాల్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

వెయిట్ లిఫ్టర్ తరుణ్‌కి ఘన సన్మానం

గాజువాక, (విశాఖ సమాచారమ్): సత్యహెల్త్ కేర్ జిమ్ ఆవరణలో తేది. 29.04-2023 ఉదయం 10.00 గంటలకు సత్య హెల్త్ కేర్ జిమ్ క్రీడాకారుడికి ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎస్ రాజారావు అధ్యర్యంలో శిక్షణ పొందుతున్న ఎం.తరుణ్ s/o M. సూర్యనారాయణ (స్టీల్ ప్లాంట్ రైల్వే యూనిట్ ఎంప్లాయ్ , ఎస్ . వెయిట్ ప్లేకర్) వెయిట్ లిఫ్టింగ్ లో అనేక సార్లు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఎన్నో బహుమతులు సాధించిన తరుణ్ అతి చిన్న వయస్సులో 17 సంవత్సరాలకు ఆంధ్ర రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ 2023, ఢిల్లీలో జరిగిన సెలక్షన్ ట్రయిల్ మరియు కోచింగ్ క్యాంప్‌కు ఎంపికయ్యాడు. పెదగంట్యాడ సత్య హెల్త్ కేర్ జిమ్‌కు చెందిన తరుణ్‌కి గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా సన్మానం జరిగింది. ప్రత్యేక అహ్వానితులుగా 74వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పలవంశీరెడ్డి పాల్గొని మాట్లాడుతూ క్రీడాకారులకి నా సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. తరుణ్‌కి ధన సహాయం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొనితిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తరుణ్‌ని ఆశీర్వదించారు డా. రాజారావు దగ్గర శిక్షణ పొందిన తరుణ్ రాష్ట్రానికి, మన జిల్లాకి, మన ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చాడు. ఇటువంటి క్రీడాకారుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాల ద్వారా వారికి చేయూత అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో . గంట్యాడ గురు మూర్తి, మారుడుపూడి పరదేశి, పూజారి శైలజ, రామలక్ష్మి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నేడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారి ఆలయంలో అన్న సమారాధన

గాజువాక, (విశాఖ సమాచారమ్): కొత్త గాజువాక 67వ వార్డ్ గణేష్ నగర్, బ్రహ్మగిరి కొండపై కొలువై ఉన్న శ్రీ మద్వీరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్చార్జ్ రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షులు కర్రి వేణుమాధవ్ అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హృదయ కాలేయం హీరో, బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు , గాజువాక 66 వార్డ్ కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్, మాజీ కౌన్సిలర్ లంక అత, 67వ వార్డు డిసిఎంఎస్ చైర్మన్ పళ్ళ చినతల్లి, గోడి నరసింహచారి, శివకోటి శ్రీనివాసరావు, సిరసపల్లి నూకరాజు బిజెపి నాయకులు కార్యక్రమాన్ని కొనసాగించారు.

ఆలయ ధర్మకర్త గానాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నూతన ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా కట్టమల్ల అనిల్ కిరణ్, గుంటముక్కల శివప్రసాద్, ట్రెజరర్‌గా గోవిందరావులు ఎన్నికయ్యారు. అలాగే గాజువాక నూతన స్వర్ణకార సంఘ కమిటీ సభ్యులు డొంక నానాజి, గుంతపల్లి ప్రసాద్, గొరస నానాజి ఎన్నికైన సందర్భంలో ముఖ్య అతిథులు సంపూర్ణేష్ బాబు చేతుల మీదుగా సత్కారాన్ని అందుకున్నారు.

అలాగే బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబుని విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.

బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు, ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకొనే లాగా కార్య నిర్వహణను సభ్యులు చేపట్టాలని, బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు విజ్ఞప్తి చేశారు. నూతన కార్యవర్గాన్ని స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మా సంఘ పెద్దలు ఇచ్చే బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ఆలయ అభివృద్ధికి దోహదపడతామని అన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బ్రహ్మశ్రీ కర్రి వేణుమాధవ్ కి ఆలయ నూతన కమిటీ సభ్యులు మరియు గాజువాక నూతన స్వర్ణకార సంఘ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గాజువాక విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం లో ఆరాధన , అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతుంది. కావున ప్రతి ఒక్కరూ ఆరాధన పూజా కార్యక్రమంలో అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

ప్రభుత్వంపై ప్రజాభిప్రాయ సేకరణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి వర్యులు దాడి వీరభద్రరావు ఆదేశాలతో అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ నూపనలతో, 'జీవీఎంసీ 80 వార్డు ఇన్చార్జ్ కొణతాల భాస్కర్ రావు ఆధ్వర్యంలో శనివారం 'మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం' గవరపాలెం కర్రి వారి వీధి 23వ సచివాలయం పరిధిలో జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్. ప్రతి ఇంటికి వెళ్లి మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం గురించి అందరికీ వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడాలు అడిగి తెలుసుకున్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వని ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని వారు తెలియజేశారు. ప్రతి ఇంటి యజమాని అనుమతితో జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్లు గోడకు అంటించారు, సెల్ఫ్ స్టిక్కర్లు అందజేశారు, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో అని తెలుసుకున్నారు. ప్రతి ఇంటి యజమాని నుండి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి విశేష స్పందన లభిస్తుందని ఆయన తెలియజేశారు.

గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమాన్ని పథకాలు వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బందితో ప్రజలకు అందిస్తున్నామన్నారు. . ఈ కార్యక్రమంలో, వైసీపీ నాయకులు కర్రి శివుడు,కర్రి మోది నాయుడు, పాలిమేర ఆది బాబు, కర్రి గణేష్, పాలిమేర శ్రీను వాసరావు, కర్రి అప్పలనాయుడు. వాలంటరీలు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అమర్నాథ్‌కు ఘన స్వాగతం పలికిన జడ్పిటిసి రాజు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తానం లో మైలాన్ కంపెనీ నిధులు 1 కోటి పదిహేను లక్షల రూపాయల తో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ముఖ్య అతిథి గా విచ్చేసిన రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడులు, వాణిజ్య , ఐ.టి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ , అనకాపల్లి పార్లిమెంట్ సభ్యురాలు బిశెట్టి వెంకట సత్యవతమ్మ , ఎమ్మెల్సీ వరుదు కల్యాణి , పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. అనంతరం సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుమారు 90 లక్షల రూపాయల తో చేపడుతున్న ఇంటింటి కుళాయి పథకం ను శంకుస్థాపన చేశారు.. ముందుగా వీరికి పరవాడ జడ్పిటిసి సభ్యులు పైల సన్యాసిరాజు, సర్పంచ్ కన్నూరు దేవి వెంకట రమణ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజనం కోసం మైలన్ కంపెనీ వారి నిధులు తో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను అందరూ కలిసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ హాల్ ను ఏర్పాటు చేసినందుకు మైలన్ కంపెనీ వారికి హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పరవాడ ఎంపీడీఓ హేమసుందరరావు,. అర్బన్బ్లాక్ ఎస్ డీఓ విజయ లక్ష్మి , సర్పంచ్ లు, ఎంపీటీసీ లు , తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ బాండ్ వాయిద్య కళాకారుల సభ విజయవంతం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం కేశవరం గ్రామంలో పాతురాజు స్వామి గుడి వద్ద నాయి బ్రాహ్మణ బ్యాండ్ వాయిద్య కళాకారులు సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ లక్ష్మీ గణపతి బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ర్యాలి సత్యనారాయణ చిన్న అధ్యక్షత వహించారు. బ్యాండ్ కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు మరియు ధన్వంతరి నాయి బ్రాహ్మణ సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి గోపాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ విజయవాడ వారు 26 జిల్లాలలో బ్యాండ్ వాయిద్య కళాకారులు వారి వాహనాలపై దైవ సంభదిత కార్యక్రమాలకు శుభ కార్యక్రమాలకు వెళ్లినప్పుడు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా వారి ప్రయాణానికి ఇబ్బంది లేకుండా ఉండేలా ధన్వంతరి నాయి బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గోపాలకృష్ణ గౌరవ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ శ్రీనివాస వేణుగోపాలకృష్ణ గారి ఆశీస్సులతో వారి సిఫారసు మేరకు రవాణాశాఖ అధికారులు నుండి వారి ప్రయాణ సమయం లో అధికారులు ఏ విధమైన ఇబ్బంది లేకుండా మంజూరు చేసిన అనుమతి పత్రాలను ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు మరియు ఉత్తరాంధ్ర జిల్లాల బ్యాండ్ కళాకారులకు రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి గోపాలకృష్ణ గారి చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సభలో రాష్ట్ర అధ్యక్షులు గోపాలకృష్ణ గారికి చిరు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ యేలేటి మల్లేశ్వరరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు ధన్వంతరి నాయి బ్రాహ్మణ ప్రధాన కార్యదర్శి శ్రీ వెన్నేటి సత్యనారాయణ మూర్తి కాకినాడ జిల్లా కార్యదర్శి శ్రీ కొమ్మన తాతారావు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా బ్యాండ్ వాయిద్య కళాకారులు నాగూర్ సాహెబ్, లాల్ సాహెబ్, పిప్పర సాయి, తాళ్లపూడి సుబ్బారావు, ఉప్పూడి గోపికృష్ణ, పట్నాల సత్యనారాయణ, వద్దిపర్తి ప్రసాద్ గారు ఉమ్మడి గోదావరి జిల్లాల నుండి ఉత్తరాంధ్ర జిల్లాల నుండి భారీ ఎత్తున వాయిద్య కళాకారులు హాజరైనారై సభను వియయవంతం చేసినారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

గాజువాక, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం 87వ వార్డ్ పరిధిలో కణితి రజకాలవీధి లో రాష్ట్ర కార్యదర్శి, 87 వ వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) అధ్యర్యంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ అధికారం లోకి వచ్చి నాలుగు ఏళ్ళు పూర్తి చేసుకున్న అభివృద్ధి ఏమి లేదన,గత టీడీపీ ప్రభుత్వం లో చేసిన అభివృద్ధి తప్ప వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కనీసం వీధి దీపాలు కూడా వేయలేని పరిస్థితి అని, రానున్న ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ అధికారం లోకి రావడం తధ్యమని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమం వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు,వార్డ్ కార్యదర్శి సత్తిబాబు, జిల్లా కార్యదర్శి కల్లేపల్లి శ్రీనివాస్ వర్క్ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి వరే రాంబాబు, జివి రమణ,దానయ్య రమణమూర్తి, భాస్కరరావు, శాంతారావు, కె. రామకృష్ణ,సింహాద్రి, పెంటరావు తదితరులు పాల్గొన్నారు.

ఎం.ఎ. తెలుగు ద్వితీయ సం. విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వకళాపరిషత్ ,తెలుగు విభాగ సమావేశ మందిరంలో లో యం ఏ తెలుగు రెండవ సంవత్సరం విద్యార్థులకు మొదటి సంవత్సర విద్యార్థులచే వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వ హించబడ్డాయి. ఈ వీడ్కోలు వేడుకల కార్యక్రమా నికి తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు సభాధ్యక్షులుగా వ్యవహరించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య జి యోహాన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు మానవీయ సంబంధాలు మెరుగుపర్చుకోవాలని ఇంటికి అలంకారప్రాయంగా గాక అందంగా అలంకరించే వస్తువు వలె వ్యక్తి ఎదిగినప్పుడే కుటుంబానికి సమాజానికి విలువ ఉంటుందని, విద్యార్థి దశలో నేర్చుకునే విద్య కంటే ఇప్పుడు జీవితం లో నేర్చుకునే పాఠాలే ఎక్కువ గా ఉంటాయని వాటిని ఆకళింపు చేసుకొంటూ అవగాహనతో ముందుకు నడుస్తూ తన జీవన సోపానాన్ని తామే ఏర్పరుచుకోవాలని తెలియజేసారు. విద్యార్థులు ప్రాచీన సాహిత్యం లో కథల ద్వారా మానవీయ నైతిక విలువలు గ్రహించాలన్నారు. అధునిక సాహిత్యం ద్వారా సమసమాజంలో ఉన్న సాంఘిక రుగ్మతలను రూపుమాపడానికి కవులు చేసిన ప్రయత్నాలను గ్రహించి ఈ రెండు సాహిత్యాల మేళవింపుతో జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలన్నారు.

అప్పుడే సమాజ పురోభివృద్ధికి తాను ఏమి చేయగలమనే దృక్పదం అలవడుతుందన్నారు.ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ విద్యార్థి దశ చాల క్లిష్టమైనదని దానిని అధిగమించిన వ్యక్తి దేనినైనా సాధిస్తాడని అందుకు క్రమశిక్షణ ,సమయపాలన, ఆశయం అనే సిద్ధాంతాలను త్రికరణ శుద్ధిగా పాటించాలన్నారు .విద్యార్థులు సృజనశీలతను పెంపొందించుకుంటూ ముందు నైపుణ్యాలతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకున్నప్పుడు ఏ వ్యక్తి అయినా అత్యున్నత స్థానాన్ని అందుకోగలడన్నారు.మనిషి మనిషిగా ఎదిగినప్పుడే జీవితం సార్థకం అవుతుందన్నారు. సమావేశ అనంతరం విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం లో తెలుగు ఆచార్యులు డా అన్నంశెట్టి ఈశ్వరమ్మ ,డా బూసి వెంకటస్వామి ,డా కట్టెపోగు రత్నశేఖర్ ,డా పెండ్యాల లావణ్య ,శ్రీ ఆతుకూరి వెంకటేశ్వర్లు (యోగి),అధ్యాపకేతర సిబ్బంది ,పరిశోధక విద్యార్థులు ,స్నాతకోత్తర విద్యార్థులు పాల్గొన్నారు.

Hospitals in Visakhapatnam (Vizag)

Hospital & Address with Phone Numbers

King George Hospital:
Maharanipeta, Visakhapatnam – 530002, Tel: 0891-2564893

Govt. Victoria Hospital:
Chengalarao peta, Visakhapatnam. Tel: 0891-2562637

Apollo Hospitals:
Waltair Main Road Ram Nagar, Visakhapatnam – 530002. Tel: 0891 272 7272

Abhaya Hospital:
KGH Down, Visakhapatnam -2. Tel: 0891-2703444, 2703555

A N Beach Hospital:
#15-9-13/24, Krishna Nagar Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 326 8080, 0891 326 3339, 9849447777

Anupama Surgical & Children Hospital:
Dwaraka Nagar 3rd Lane, Visakhapatnam – 530016. Tel: 0891-666 2122, 274 8811, 9848193004

Aditya Multicare Hospital:
#18-1-33, Opp: KGH Gate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-256 6664, 9542220555, 9949877717

Apoorva Hospital:
#50-17-62, Rajendra Nagar, Seethammapeta, Visakhapatnam.
Tel: 0891-2747436, 2701258

Bharathi Hospital:
#14-24-1, Maharanipeta, Visakhapatnam – 530002. Tel: 0891 252 6500, 7093772862

CARE Hospitals:
Ramnagar Main road, Visakhapatnam – 530002. Tel: 0891 304 1444

Manipal Hospital Vishakhapatnam:
#15-2-8 / A, Near Century Club Maharanipeta, Visakhapatnam – 530002.

OMNI RK Super Specialty Hospital:
Opp: Lions Club, Waltair Main Road, Ram Nagar, Visakhapatnam – 530002.
Tel: 0891 308 0300

Padmasri Hospital:
#49-48-16 / 5, NH- 5, Akkayyapalem, Visakhapatnam – 530016.
Tel: 0891 273 4747, 656 4747

Seven Hills Hospital:
Rockdale Layout, Waltair Main Road, Visakhapatnam – 530002.
Tel: 0891 667 7777, 9393110402

Samudra Hospitals:
Andhra Bank, KGH Down, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-253 3955, 9492533955, 9848133660

Sraddha Hospital:
#14-37-45, Near Collector Office Jn., Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-279 7878, 271 6868

Suraksha Health Park :
#38-40-42 / 2, 104, Main Road, Marripalem, Visakhapatnam – 530018.
Tel: 0891 664 6666, 669 7777, 9295062622, 9295062636

Vizag Hospital & Cancer Research Centre:
MVP Sector- 7, P. No: 1, Visakhapatnam – 530017.
Tel: 0891 255 1811, 255 3212

Kala Hospitals :
Beside BVK Degree College Lane, Dwaraka Nagar, Visakhapatnam – 530016.
Tel: 0891 276 4748, 9849123546

Kanaka Durga Nursing Home:
#15-6-10A, Near Zillaparishaid, Visakhapatnam -2. Tel: 0891- 5567201, 2569865, 2566932

Sagara Durga Hospital:
#15-13-6, Krishna Nagar, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-252 6833

Dr. Mangamma Hospital :
#17-1-17, Opp: KGH Gate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-272 0077, 0891-272 0088, 8019131694

Indus Hospitals :
KGH down, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 250 8881, 9848724365, 9948724365

Mahatma Gandhi Cancer Hospital and Research :
MVP Colony , Visakhapatnam – 530017.
Tel: 0891 287 8787

Queens NRI Hospital :
#50-53-14, Near Gurudwar Rd, Seethammadhara, Visakhapatnam – 530013.
Tel: 0891-282 7777

Lazarus Hospitals :
Waltair Main Rd, Opp: Vasan Eye Care, Ram Nagar, Visakhapatnam – 530002
Tel: 0891-2780780, 0891-278 4784

Icon Krishi Hospitals:
Near Bharat Heavy Plate & Vessels Ltd. Sheela Nagar, Visakhapatnam – 530012.
Tel: 8885542944, 8885542955, 8885542977

MGR Hospitals:
#8-4-32, Doctor's Colony Pedawaltair, Visakhapatnam – 530017.
Tel: 0891 275 5908, 9573247590

R K Hospital:
#26-16-7, Gajuwaka, Visakhapatnam – 530026. Tel: 9348423777

Vivekananda Hospital:
49-9-24 Akkayyapalem, Visakhapatnam – 530016. Tel: 0891 274 8353,
0891-275 0654

Nikitha Hospital:
Seethammadhara Junction, Visakhapatnam – 530013. Tel: 0891-250 1501,
271 9797, 271 9696

Vaishnavi Hospital:
2nd Lane, Collectorate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 252 6896, 395 4185, 9848191332

Lata Hospitals :
Gajuwaka, Visakhapatnam – 530026.
Tel: 0891-251 1351

Subham Prema Hospital:
#9-1-227, Opp: Ramatalkies Cinema Hall Jn., Visakhapatnam – 530003.
Tel: 0891-666 6655

Pallavi Hospital:
Maharanipeta, Visakhapatnam. Tel: 0891-2567735, 2567736

శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అన్నదానం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గంగా పుష్కరాల సందర్భంగా, కాశి గంగా ఘాట్ వద్ద 3వరోజు, పుష్కరాలకు వచ్చిన భక్తులకు, స్థానికులకు శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారు భారీగా అన్నదానం, చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. అమెరికాలో ఉంటున్న , ప్రవాస భారతీయుడు, శ్రీ వాత్సవ మిత్రులు, వంశీ . మణికొండ అన్నదానం, మజ్జిగ పంపిణీ మొదలైన సేవ కార్యక్రమాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. సంస్థ వారు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నదానమే లక్ష్యంగా, ఈ ఆధ్యాత్మిక యాత్రలో సంస్థ వారు, మూడు రోజుల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ ఆధ్యాత్మిక యాత్రలో పాల్గొన్న సంస్థ సభ్యులు చోడి పిల్లి. అప్పారావు గారు మాట్లాడుతూ, అన్నదానం, సంస్థ సేవా కార్యక్రమాల్లో నేను కూడా భాగస్వామ్యం అయినందుకు, నాకు చాలా ఆనందంగా ఉందని, అందరూ కూడా తృప్తిగా భోజనం చేసి, సంతోషంగా వెళుతున్నారని, మానవసేవే- మాధవ సేవ.. అన్న వివేకానందుని స్ఫూర్తితో ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమని ఆయన తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ,మజ్జిగ పంపిణీకి సహాయ సహకారాలు అందించిన, దాతలు కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్, వంకాయల. తాతాజి గారికి ,లీడర్ పేపర్ అధినేత వి.వి. రమణ మూర్తికి, చల్ మాజీ ఇన్ ప్రో అధ్యక్షులు మట్టపల్లి. హనుమంతరావుకి, ఎ.ఎన్ హాస్పిటల్ ఎం.డి. డాక్టర్ జహీర్ అహ్మద్‌కి, కళా హాస్పిటల్ ఎం.డి.పి.వి. రమణమూర్తికి ప్రముఖ సంఘ సేవకులు ద్రోణం రాజు. శ్రీ వాత్సవకి, సంస్థ అధ్యక్షులు, సురాడ. అప్పారావు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సేవలో పాల్గొంటున్న సంస్థ గౌరవ సభ్యులు బి. గజపతి స్వామి గారు, సభ్యులు పీ.నల్ల రాజు, వి.దానయ్య, వి.తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్ళీ దీవించండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎటువంటి అవినీతి లేకుండా, సంక్షేమ పథకాలను నేరుగా ఇంటికి అందిస్తున్న జగన్మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మళ్ళీ గెలిపించాలని వైఎస్ఆర్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. మంత్రి అమర్నాథ్ నేతృత్వంలో కసింకోట మండలం తాళ్లపాలెంలో శుక్రవారం నిర్వహించిన జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో సుబ్బారెడ్డి వెంట మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తదితరులు ఉన్నారు. తాళ్లపాలెం జంక్షన్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తర్వాత వీరు గడపగడపకు వెళ్లి.. "ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మమ్మల్ని మీ దగ్గరికి పంపించారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా?" అంటూ సుబ్బారెడ్డి ఆయా ఇళ్ల యజమానులను ప్రశ్నించారు. పథకాలన్నీ బాగా అదుతున్నాయని వారి సమాధానం ఇచ్చారు. ప్రజా మద్దతు పుస్తకంలో ఉన్న ప్రశ్నలను సుబ్బారెడ్డి లబ్ధిదారులను అడిగారు. గత ప్రభుత్వంతో పోలిస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాలన ఎలా ఉందని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి పథకాలు అవినీతికి తావులేకుండా అందుతున్నాయా? అని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డికి మద్దతు ఇస్తారా? అని సుబ్బారెడ్డికి ప్రశ్నించగా లబ్ధిదారులను అందరూ ప్రభుత్వానికి, జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ పథకాలు ఇలా కొనసాగాలంటే తిరిగి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

అనంతరం సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం, జగననే మా నమ్మకం వంటి కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్ళినప్పుడు ప్రజల నుంచి మంచి స్పందన కనిపిస్తోందని, ప్రభుత్వం అందజేస్తున్న పథకాల వల్ల కుటుంబాలు బాగుపడ్డాయని, వారికి అందిన లబ్ధి మొత్తాన్ని అంకెలతో సహా చెప్పున్నారని సుబ్బారెడ్డి చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై చంద్రబాబు నాయుడు, ఎల్లో మీడియా తప్పుడు ప్రచారాలు చేస్తోందని, అవి కరెక్ట్ కాదని కార్యక్రమాలకు హాజరవుతున్న ప్రజల స్పందనే స్పష్టం చేస్తోందని సుబ్బారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా జనం తరలివచ్చారు. కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి, వైసిపి అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకుడు దాడి రత్నాకర్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, కసింకోట పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హఠాత్తుగా ఎగిసిన మంటల్లో ఆహుతైన టు వీలర్

అరకులోయ, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర ఊటీ అరకులోయలో విశాఖపట్నం నుండి అరకులోయ పర్యటనకు వచ్చిన పర్యాటకుల టూవీలర్ ఎపి31ఇడి 4967 నెంబర్ పల్సర్ వెహికల్ లో హఠాత్తుగా మంటలు ఎగిసిపడడంతో వచ్చిన యువకులు బండిని పక్కన ఆపి దూరంగా వెళ్లిపోవడంతో టూ వీలర్ మంటల్లో కాలిపోతుండగా మంటలు ఆర్పడానికి ఎవరూ సాహసించ పోవడంతో విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ సంఘటన స్థలానికి చేరుకొని ఎస్ఐ కుమార్ చాకచక్యముతో పక్కనే ఉన్న హోటల్ నుండి మంచినీళ్లు తెచ్చి మంటలను ఆదుపులోకి తెచ్చారు ఎస్సై కుమారు సాహసాన్ని చూసి స్థానికులు ప్రశంసలు చెప్పారు

74వార్డులో స్వచ్ సర్వేక్షణ్

గాజువాక, (విశాఖ సమాచారమ్): పరిశుద్ధమైన, ఆరోగ్యవంతమైన భారత్ ను ఆవిష్కరించాలన్న మహాత్ముని కలను నిజం చేయవలసిన భాధ్యత అందరిపై వుందని 74వార్డు కార్పొరేటర్, జిల్లా వైస్సార్ సీపీ సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీ రెడ్డి అన్నారు.జీవీఎంసీ గాజువాక జోనల్ కమిషనర్ సింహాచలం ఆధ్వర్యంలో 74 వార్డు పరిధి దయాల్ నగర్ లో శనివారం నిర్వహించిన స్వచ్ సర్వేక్షణ్ కార్యక్రమంలో తిప్పల వంశీ రెడ్డి ముఖ్యఅతిధిగా పాలొగొన్ని పారిశుద్య కార్మికులకు పనిముట్లను, స్థానికులకు తడి పొడి చెత్త బకెట్లను,గుడ్డ సంచులను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెత్తను ఏధువల్లో వేయకుండా జాగ్రత్త పడడమే కాకుండా ఇతరులు కూడా చెత్త వేయకుండా చూడాలని ఆయన కోరారు.తడి పొడి చెత్తలను వేరు వేరు చేసి జీవీఎంసీ సిబ్బందికి అందచేయాలనీ కోరారు. స్వచ్ సర్వేక్షణ్ ద్వారా ప్రజల్లో ఒక బాధ్యతాయుత ధోరణిని అలవరచడం జరిగిందన్నారు..అదేవిదంగా ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడం అందరి భాధ్యత అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పీ.సింహాచలం. ఏ ఎం హెచ్ ఓ కిరణ్ కుమార్, ఏ.ఈ వెంకటరావు. సానిటరీ ఇన్స్పెక్టర్ నరసింహారావు. వార్డు అధ్యక్షులు ఎన్ వై నాయుడు. బోడ్డి గోవింద.వెంపడ ప్రసాద్. దుర్గారెడ్డి.లోకేష్. ప్రసాదు. శికు రమణ. మండల గోవింద. గురుసు రాములక్ష్మి. నర్సీపట్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు అవసరాలకు అందుబాటులోకి నీటి వనరులు : తమ్మినేని సీతారాం

నీటి లభ్యత వినియోగం పై ప్రతి ఒక్కరూ సంపూర్ణమైన అవగాహనను కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా త్రాగునీరు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరిస్తోందని ఆయన పేర్కొన్నారు. సగటు పౌరుడు కు అవసరమయ్యే త్రాగు నీటిని వినియోగంలోకి తీసుకువచ్చేలా విస్తృత పరిశోధనలు జరగడం శుభ పరిణామమని అన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు.నరుబుజ్జిలి మండలం పాల పలస గ్రామంలో సుమారు 22.40 లక్షల నిధులతో పెద్దపాలెం గ్రామంలో సుమారు 17.10 లక్షల నిధులతో చిన్నపాలెం గ్రామంలో సుమారు 9 లక్షల వ్యయంతో జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి పథకాన్ని శనివారం స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన తాగునీరు ప్రతి ఒక్కరికి అందించడమే తమ ప్రభుత్వం యొక్క అంతిమ లక్ష్యమన్నారు. కలుషితమైన నీరు తాగే క్రమంలో పలు వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు.స్వచ్ఛమైన గాలి ఎంత ముఖ్యమో స్వచ్ఛమైన నీరు అంత అవసరం అన్నారు.నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు జల జీవన్ మిషన్ ద్వారా స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు..నేల,గాలి,నీరు అనేవి జీవజాతి మనుగడకు అత్యంత అవశ్యకమైనవన్నారు. భూతలంలో ఉన్న నీటి వనరులు వాతావరణ మార్పులకు అనుగుణంగా ఉంటాయన్నారు. భూమి అంతర్భాగంలో ఉన్న నీటి వనరులను ప్రాధాన్య క్రమంలో రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 90 శాతం మేర మానవ వినియోగానికి ఉపకరించని నీటిని..ప్రజలకు ఉపయుక్తకరంగా మార్పు చేయుట ద్వారా శాస్త్ర వేత్తలు పరిశోధనలు కొనసాగిస్తున్నారన్నారు.ప్రపంచ దేశాలలో చాలా చోట్ల మంచినీటి లభ్యత చాలా తక్కువ గా ఉందని, మన దేశంలో కూడా కొన్ని ప్రదేశాలలో మంచినీటి సమస్య వలన కొన్ని జీవజాతులు అంతరించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పెరుగుతున్న జనాభాకి సరిపడా నీటి వనరులు సృష్టించే దిశగా సాగుతున్న అధ్యయనాలు, సత్ఫలితాలు రానున్నాయని అన్నారు.నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించకపోతే భవిష్యత్ తరాలు మనుగడ ప్రశ్నార్థకమవుతుందని పేర్కొన్నారు.మానవునికి ప్రతీ అవసరంలోనూ నీటి వినియోగం అత్యంత అవశ్యకమని, ఈ విషయంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.భూగర్భ జలాల సద్వినియోగం పై గ్రామీణ ప్రజానీకానికి అవగాహన కల్పించేలా చొరవ చూపాలని సూచించారు...ప్రస్తుతం రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో పెద్దఎత్తున చేపట్టారని ఆయన అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకునేందుకు.... గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గడపకు సంబంధిత నియోజక వర్గ ఎమ్మెల్యేలు, ఎన్నార్టీ లు వెళ్లే విధంగా కార్యాచరణ చేపట్టారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే వి జి సత్యనారాయణ, జడ్పీటిసి సురవరపు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ అధ్యక్షులు బేవర మల్లేశ్వరరావు, బి సి సెల్ డైరెక్టర్ మూఢర్ల రమణ, పిఎసిఎస్ అధ్యక్షులు కోవిలాపు చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ లావెటి అనిల్ కుమార్, ఎస్సీ సెల్ డైరెక్టర్ ఎర్ల ఈశ్వరరావు, మండల సచివాలయాలకు కోఆర్డినేటర్ రవికాంత్ స్థానిక సర్పంచులు గజ్జన మోహన్ రావు, కరణం ఆసిరి నాయుడు,సర్దార్ గురువులు నాయుడు, మెండ సూరినారాయణ వైయస్సార్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

మెడ, వెన్ను నొప్పి ఇబ్బంది పెడుతున్నాయా?

ప్రతి ఒక్కరికీ నిద్ర చాలా ముఖ్యం. శరీరానికి మంచి విశ్రాంతి దొరికేది నిద్రపోయే సమయంలోనే. సరైన నిద్ర వల్ల చాలా రకాల మానసిక, శారీరక సమస్యలు దూరం అవుతాయని వైద్యనిపుణులు చెబుతుంటారు. మనిషికి ఆహారం, నీరు ఎంత ముఖ్యమో నిద్ర కూడా అంతే ముఖ్యం.

మంచి నాణ్యమైన నిద్రకు పడుకునే ప్లేస్ కూడా ముఖ్యమే. పడుకునే మంచం బాలేకపోతే నిద్ర పట్టడం కష్టంగా ఉంటుంది. మంచం సరిగ్గా లేకపోతే నిద్ర పట్టదు. పరుపు సరిగ్గా లేకపోతే మెడ, వెన్ను నొప్పులు ఇబ్బంది పెడతాయి. అసలు పరుపును ఎప్పుడు మార్చాలో ఇప్పుడు తెలుసుకుందాం.

1. కుంగిపోతుంది: రోజులు గడిచేకొద్దీ మ్యాట్రెస్ కుంగిపోతుంది. ఒకవైపు కుంగిపోతుంది. ఇన్నర్‌స్ప్రింగ్ పరుపుల్లో, దూది పరుపుల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. ఇలా మారిపోతే నిద్రపోయినప్పుడు ఇబ్బందిగా ఉంటుంది. అసౌకర్యంగా ఉండటం వల్ల నిద్రపట్టదు. అలాగే మెడ, వెన్ను నొప్పి ఇబ్బంది పెడతాయి.

2. దుమ్ముతో అలెర్జీ, ఆస్తమా: ఎక్కువ రోజులు మ్యాట్రెస్ వాడటం వల్ల దుమ్ము పేరుకుపోతుంది. దీంతో క్రమంగా పురుగులు, బ్యాక్టీరియా చేరి వివిధ రకాల అలెర్జీలు వచ్చే ప్రమాదం ఉంటుంది. దుమ్ము పేరుకుపోవడం వల్ల జలుబు, దగ్గు ఇబ్బంది పెడతాయి. అలెర్జీ, ఆస్తమా వస్తాయి.

3. నొప్పులు: మెడ, వెన్ను నొప్పులు ఇబ్బందులు పెడతాయి. పరుపు ఒకవైపుకు కుంగిపోవడం వల్ల శారీరక నొప్పులు సతమతం చేస్తాయి. పాత మ్యాట్రెస్ వల్ల కీళ్ల నొప్పులు కూడా వస్తాయి. శరీరంపై వివిధ ప్రాంతాల్లో తీవ్రమైన ఒత్తిడి పెరిగి నొప్పుతో పాటు రక్తప్రసరణ ఇబ్బంది పెడుతుంది.

4. నిద్రనాణ్యత దెబ్బతింటుంది: పరుపు సరిగ్గా లేకపోతే నిద్ర నాణ్యత దెబ్బతింటుంది. నిద్రపోవడం కష్టంగా అనిపిస్తుంది. అసౌకర్యం వల్ల నిద్ర పట్టదు. సేలవమైన నిద్ర నాణ్యత వల్ల అలసట, చిరాకు, ఏకాగ్రతతో సహా అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. కూలింగ్ జెల్, బ్రీతబుల్ మెటీరియల్స్ వంటి ఫీచర్లతో కూడిన కొత్త పరుపు మీ శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో, నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

5. 8 ఏళ్లకంటే పాతబడిపోతే: ఎంత మంతి మ్యాట్రెస్ అయినా ఎనిమిదేళ్ల కంటే పాతబడిపోతే దాని నాణ్యత దెబ్బతింటుంది. రోజులు గడిచే కొద్దీ పరుపు కుంగిపోయి రకరకాల సమస్యలు వస్తాయి. ఎనిమిదేళ్ల కంటే ఎక్కువ అవుతుంటే ఇక మార్చాల్సిన సమయం వచ్చిందని గుర్తించాలి.

6. దుర్వాసన వస్తుంటే: పాతబడిన పరుపు మంచం దుర్వాసన వస్తుంది. బెడ్ పై దుమ్ము, ధూళి చేరి, బ్యాక్టీరియా వల్ల చెడు వాసన వస్తుంది. చెమట అంతా పేరుకుపోయి దుర్వాసన వస్తుంది. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది.

మధుమేహులూ ఈ పండ్లను నిర్భయంగా తినొచ్చు..!

మధుమేహం నేడు ప్రపంచంలో అత్యంత సాధారణ వ్యాధులలో ఒకటిగా మారింది. ప్రపంచవ్యాప్తంగా 425 మిలియన్లకు పైగా ప్రజలు మధుమేహంతో బాధపడుతున్నారు. అందులో భారతదేశంలోనే 80 మిలియన్ల మందికి పైగా మధుమేహం ఉంది. మధుమేహం అనేది రక్తంలో చక్కెర స్థాయిలలో హెచ్చుతగ్గుల యొక్క స్థిరమైన పరిస్థితి.

మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఈ సమస్య ఉన్నవారు చక్కెర పదార్థాలకు దూరంగా ఉండటం మంచిది. దీంతో మధుమేహ వ్యాధిగ్రస్తులు పండ్లను తినేందుకు కూడా నోచుకోలేకపోతున్నారు. ఎందుకంటే చాలా పండ్లలో రక్తంలో చక్కెర స్థాయిలను పెంచే అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. కానీ కొన్ని పండ్లలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులు నిర్భయంగా తినవచ్చు.

నారింజ రంగు నారింజలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, మధుమేహ వ్యాధిగ్రస్తులు వీటిని నిర్భయంగా తినవచ్చు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచదు. మీడియం-సైజ్ నారింజలో 12 గ్రాముల చక్కెర మరియు 70 కేలరీలు మాత్రమే ఉంటాయి. ఇందులో పొటాషియం మరియు ఫోలేట్ కూడా ఉన్నాయి, ఇది రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

గ్రేప్ ఫ్రూట్ మరొక సిట్రస్ పండు ద్రాక్షపండు. మధ్య తరహా ద్రాక్షపండులో 9 గ్రాముల చక్కెర మాత్రమే ఉంటుంది. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ పండును తినవచ్చు. అయితే ఏదైనా పండు మితంగా తినాలని గుర్తుంచుకోండి.

రాస్పెబ్రీ బెర్రీ పండ్లలో ఒకటి, కోరిందకాయలో చక్కెర తక్కువగా ఉంటుంది మరియు చక్కెర కోరికలను అరికట్టడానికి అద్భుతమైన పండు. ఒక కప్పు రాస్పెబ్రీస్లో 5 గ్రాముల చక్కెర మరియు ఫైబర్ ఉంటాయి. కాబట్టి ఈ బెర్రీ తినడం వల్ల ఎక్కువసేపు ఆకలిగా అనిపించదు మరియు మీ రక్తంలో చక్కెర పెరగదు.

కివి పుల్లని, తీపి రుచిని ఎవరు ఇష్టపడరు? కివీ పండు యొక్క రుచి పుల్లని మరియు తీపి మిశ్రమం. ఈ పచ్చి పండులో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది మరియు చక్కెర తక్కువగా ఉంటుంది. మరియు అది కూడా ఒక కివీ పండులో కేవలం 6 గ్రాముల చక్కెర మాత్రమే ఉంటుంది.

అవకాడోలో చక్కెర చాలా తక్కువగా ఉంటుంది. ఒక అవకాడోలో 1 గ్రాము చక్కెర మాత్రమే ఉంటుంది. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది అద్భుతమైన పండు. అలాగే శరీరంలోని చెడు కొవ్వు పదార్థాల స్థాయిని తగ్గించి, గుండెను రక్షించడంలో సహాయపడుతుంది.

పీచు తీపి రుచి ఉన్నప్పటికీ, పీచ్‌లో చక్కెర తక్కువగా ఉంటుంది. పీచెస్‌లో 13 గ్రాముల చక్కెర మాత్రమే ఉంటుంది, మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ పండును తినడం ద్వారా వారి తీపి కోరికలను తీర్చుకోవచ్చు.

రేగు పండ్లు రుచికరమైన ఊదా రేగు మధుమేహ వ్యాధిగ్రస్తులకు అనువైనవి. ఒక రేగులో 7 గ్రాముల చక్కెర మాత్రమే ఉంటుంది. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ పండును నిర్భయంగా కొని తినవచ్చు.

ఆపిల్ యాపిల్ జ్యూస్ నిండా చక్కెర ఉంటుంది. కానీ మీరు యాపిల్‌ను యథాతథంగా కొరికితే, దాని నుండి 19 గ్రాముల చక్కెర మాత్రమే లభిస్తుంది. మరియు మీరు ప్రతిరోజూ ఒక ఆపిల్‌ను కొరికితే, మీరు డాక్టర్ వద్దకు వెళ్లవలసిన అవసరం లేదు.

పుచ్చకాయ వేసవిలో పుష్కలంగా లభించే పుచ్చకాయలో నీటిశాతం ఎక్కువగా ఉండటమే కాకుండా కప్పు పుచ్చకాయలో కేవలం 10 గ్రాముల చక్కెర మాత్రమే ఉంటుంది. అంతేకాదు ఈ పండు తింటే శరీరానికి బరన్ అందుతుంది కాబట్టి డయాబెటిక్ పేషెంట్లు ఈ పండు తినాలని ఆలోచించాల్సిన అవసరం లేదు. కానీ మితంగా తినండి.

జామ పండు జామపండులో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులలో కనిపించే మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది మరియు ఇది రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశాలను తగ్గిస్తుంది. జామపండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది అజీర్తిని నివారిస్తుంది.

చల్లదనం కోసం రాత్రి 10 గంటల తర్వాత స్నానం చేస్తున్నారా ?..



కోవిడ్ నుంచి ప్రతి రోజు రాత్రి ఇంటికి వెళ్లిన తర్వాత స్నానం చేయడం అలవాటుగా మారింది. రాత్రిపూట స్నానం చేయడం సరైనదా కాదా అని చాలా మంది చాలా గందరగోళంగా ఉంటారు. ఈ రోజు మేము మీ గందరగోళాన్ని తొలగిస్తాం.

ప్రతి మనిషికి స్నానం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన శరీరంలో మాత్రమే ఆరోగ్యకరమైన మనస్సు అభివృద్ధి చెందుతుంది. మనం చక్కగా, శుభ్రంగా కలిసి జీవిస్తే, మన శరీరం మాత్రమే ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంటుంది. ఎండాకాలంలో చెమటలు ఎక్కువగా పడతాయి. ఆఫీసు నుండి లేదా బయట ఎక్కడైనా ఇంటికి రాగానే అలసటగా ఉంటుంది. ఇలాంటి సమయంలో ఖచ్చితంగా స్నానం చేస్తాం. రాత్రిపూట స్నానం చేయడం సరైనదా కాదా అని చాలా మంది చాలా గందరగోళంగా ఉంటారు. ఈ రోజు మేము మీ గందరగోళాన్ని తొలగిస్తాము.

కొంతమందికి రాత్రి లేదా పగలు అదే స్నానం అనిపిస్తుంది. అందుకే రాత్రిపూట స్నానం చేయడాన్ని కీడుతో ముడిపెట్టారు. మరోవైపు, ఆరోగ్య నిపుణులు తమ అభిప్రాయాన్ని నేరుగా దీనికి విరుద్ధంగా ఉంచారు. ఆరోగ్య నిపుణులు రాత్రిపూట స్నానం చేయడం మంచిది కాదు. రాత్రి పూట ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని అంటున్నారు. అంటే చలి వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో రాత్రిపూట స్నానం చేయడం వల్ల జలుబు, జలుబు వచ్చే ప్రమాదం ఉంది.

జ్వరం ఉండవచ్చు

మీరు ఎల్లప్పుడూ రాత్రి స్నానం చేస్తే, జలుబు కారణంగా, మీకు జ్వరం కూడా ఉండవచ్చు. రాత్రిపూట వేడినీళ్లతో స్నానం చేస్తే ఉష్ణోగ్రతలో తేడా వచ్చి జ్వరం వస్తుంది.

శరీరంలోని జీవక్రియలు దెబ్బతిన్నాయి

రాత్రిపూట స్నానం చేయడం వల్ల శరీరంలోని జీవక్రియలు చెడిపోతాయి. దీని కారణంగా, మీ జీర్ణక్రియ ప్రక్రియ కూడా చాలా ప్రభావితం కావచ్చు. జీవక్రియలో ఆటంకం ఉంటే, అప్పుడు శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఉంది.

కండరాల నొప్పి

రాత్రిపూట స్నానం చేయడం వల్ల చాలా హాని జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. ఛాతీ నొప్పి, కండరాల నొప్పి వంటి సమస్యలు మొదలవుతాయి. కొన్ని సార్లు రాత్రి స్నానం చేయడం వల్ల కూడా తలనొప్పి వస్తుంది.

కీళ్ల నొప్పుల సమస్య

రాత్రిపూట స్నానం చేయడం వల్ల శరీరంలోని కీళ్లలో నొప్పి వస్తుంది, దీని కారణంగా మీరు కదలడానికి ఇబ్బంది పడవచ్చు. రాత్రిపూట అలస్యంగా స్నానం చేయడం కూడా కండరాల తిమ్మిరికి కారణం కావచ్చు.

వాల్‌నట్స్‌తో మెరుగైన జ్ఞాపక శక్తి

వాల్‌నట్స్‌ను ప్రతిరోజూ తిన్నా, వారానికి మూడు రోజుల పాటు తిన్నా మంచి ఫలితాలు ఉంటాయని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా బాలలు వాల్‌నట్స్ అధికంగా తింటే మెదడు ఆరోగ్యం మెరుగవుతుంది. అలాగే కౌమారదశలో అభిజ్ఞా అభివృద్ధికి సాయం చేస్తుంది. వాల్‌నట్స్‌లో ఆల్ఫా-లినోలెనిక్ ఫ్యాటీ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. అలాగే ఇందులో ఉండే ఒమేగా 3 మెదడు అభివృద్ధిలో ప్రాథమిక పాత్ర పోషిస్తుంది.

ప్రపంచంలో కరోనా మహమ్మారి సృష్టించిన విలయం దెబ్బకు ప్రజలు పౌష్టికాహారంపై దృష్టి పెడుతున్నారు. ముఖ్యంగా వయస్సుతో సంబంధం లేకుండా అందరూ పౌష్టికాహారాన్ని తింటున్నారు. పౌష్టికాహారంలో ముఖ్యంగా డ్రైఫ్రూట్స్‌ను వినియోగిస్తున్నారు. డ్రైఫ్రూట్స్‌లో ఎక్కువగా బాదం, వాల్‌నట్స్‌ను ఎక్కువగా తింటున్నారు. అయితే చిన్నపిల్లలు, యుక్త వయస్సు వచ్చిన వారు ఎక్కువగా వాల్‌నట్స్ తింటే వారికి జ్ఞాపక శక్తి మెరుగు అవుతుందని తాజా అధ్యయనంలో తేలింది. వాల్‌నట్స్‌ను ప్రతిరోజూ తిన్నా, వారానికి మూడు రోజుల పాటు తిన్నా మంచి ఫలితాలు ఉంటాయని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా బాలలు వాల్‌నట్స్ అధికంగా తింటే మెదడు ఆరోగ్యం మెరుగవుతుంది. అలాగే కౌమారదశలో అభిజ్ఞా అభివృద్ధికి సాయం చేస్తుంది. వాల్‌నట్స్‌లో ఆల్ఫా-లినోలెనిక్ ఫ్యాటీ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. అలాగే ఇందులో ఉండే ఒమేగా 3 మెదడు అభివృద్ధిలో ప్రాథమిక పాత్ర పోషిస్తుంది. కౌమారదశ అనేది గొప్ప జీవసంబంధమైన మార్పుల కాలంగా వైద్యులు పరిగణిస్తారు. ఈ వయస్సులోనే హార్మోన్ల పరివర్తన సంభవిస్తుంది. ఇది ఫ్రంటల్ లోబ్ సినాప్టిక్ పెరుగుదలను ప్రేరేపించడానికి బాధ్యత వహిస్తుంది. మెదడులోని ఈ భాగం న్యూరోసైకలజికల్ పరిపక్వతను అనుమతిస్తుంది. అలాగే కొవ్వు ఆమ్లాలతో బాగా పోషణ పొందిన న్యూరాన్లు పెరుగుతాయి. ముఖ్యంగా కొత్త, బలమైన సినాప్సెస్‌ను ఏర్పరుస్తాయి.

బార్సిలోనాలోని 12 వేర్వేరు ఉన్నత పాఠశాలల నుంచి 11 మరియు 16 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న 700 మంది మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 30 గ్రాముల వాల్‌నట్ కెర్నల్‌లను కలిగి ఉన్న సాచెట్‌లను ఆరు నెలల పాటు అందించారు. ఇలా చేయడం ద్వారా ఆ విద్యార్థుల్లో శ్రద్ధ, పనితీరును పెంచుకున్నారు. అలాగే అటెన్షన్ డెఫిసిట్ హైపర్యాక్టివిటీ డిజార్డర్ (ఎడీహెచ్‌డీ) వంటి లక్షణాలు ఉన్నవారు వారి ప్రవర్తనను గణనీయంగా మెరుగుపరుచుకున్నారు. అలాగే తరగతి గదిలో గురువు చెప్పే దానిపై ఎక్కువ శ్రద్ధ కనబరిచి, తక్కువ హైపర్యాక్టివ్‌గా ఉన్నారని తేలింది. అలాగే వారి న్యూరోసైకోలాజికల్ ఫంక్షన్‌లలో మెరుగుదల కనిపించిందని వైద్యులు తేల్చారు. ముఖ్యంగా కౌమారదశలో ఉన్నవారు అభిజ్ఞా, మానసిక స్థాయిలో సరిగ్గా అభివృద్ధి చెందడానికి వాల్‌నట్స్ తినడం ఉత్తమమని పరిశోధకులు తేల్చారు.

బాలురు, బాలికలు ఈ సిఫార్సులను పాటించి రోజుకు కొన్ని వాల్‌నట్‌లను లేదా వారానికి కనీసం మూడు సార్లు తింటే, వారు అభిజ్ఞా సామర్థ్యాలలో అనేక గణనీయమైన మెరుగుదలలను గమనించవచ్చు. అలాగే యుక్తవయస్సు వారు నవ్వాలను ఎదుర్కోవడంలో వారికి సహాయపడుతుంది. కౌమారదశ అనేది గొప్ప మెదడు అభివృద్ధి మరియు సంక్లిష్టమైన ప్రవర్తనల కాలం, దీనికి గణనీయమైన శక్తి మరియు పోషకాలు అవసరమవుతాయి కాబట్టి వాల్‌నట్స్ తినడం ఉత్తమమని పరిశోధనలో పాల్గొన్న పరిశోధకులు సూచిస్తున్నారు.

డిప్రెషన్ బారిన పడకుండా ఈ టిప్స్



ఈ బిజీ జీవితంలో ఒత్తిడి లేదా టెన్షన్ ఉండటం సహజమే, కానీ అది సాధారణ స్థితిలో ఉన్నంత వరకు ఓకే. టెన్షన్ లేదా ఒత్తిడి చాలా రోజుల తరబడి కొనసాగితే, అది క్రమంగా డిప్రెషన్‌గా మారుతుంది. డిప్రెషన్ మన మొత్తం శారీరక ఆరోగ్యానికి చాలా హానికరం. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ప్రస్తుత మానసిక ఆరోగ్యంతో ఏదో ఒక విధంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుత ఇలాంటి వారు ఆఫీసు పనులతో ఇంకా మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు.

దాదాపు 60 శాతం మంది కార్యాలయ ఉద్యోగులు పని ఒత్తిడితో బాధపడుతున్నట్లు భావిస్తున్నారు. ప్రస్తుతం, పనిభారం పెరగడం వల్ల, చాలా మంది ఒత్తిడికి గురవుతున్నారు ఈ ఒత్తిడి మీ స్వభావం ప్రవర్తనలో నెమ్మదిగా రావడం ప్రారంభమవుతుంది. మీరు పని భారం నుండి వచ్చే ఒత్తిడి లేదా టెన్షన్‌ను తొలగించడానికి కొన్ని టిప్స్ ఉన్నాయి.

రోజును ఉత్సాహంగా ప్రారంభించండి:

మీరు మీ రోజును సరిగ్గా ప్రారంభించకపోతే, అది మీ వృత్తి జీవితాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. మీరు ఏదో ఒక విషయం గురించి ఆలోచిస్తూ కలత చెందుతూ రోజు ప్రారంభంలో ఉంటే, ఒత్తిడితో ఆఫీసుకు చేరుకుంటే రోజంతా నిర్రుత్సాహంగా గడపాల్సి ఉంటుంది. మీరు రోజును పాజిటివ్ ఆలోచనతో ప్రారంభించాలి మీ వైఖరిని కూడా మార్చుకోవాలి.

సంభాషణలకు దూరంగా ఉండండి:

ఒక చిన్న వాదన కూడా మీ రోజును పాడు చేస్తుంది అది మీ పనిని కూడా ప్రభావితం చేస్తుంది. మీరు మీ పనిని పూర్తి చేయలేరు. ఆఫీసులో ఎలాంటి చర్చ లేదా సంభాషణ పరిస్థితులు ఉండకూడదని ప్రయత్నించండి.

ఆఫీసులో కబుర్లు చెప్పకండి:

తరచుగా మతం గురించి, సినిమా గాసిప్, రాజకీయాల గురించి ఆఫీసులో కబుర్లు మొదలవుతాయి. ఈ గాసిప్స్ కొన్నిసార్లు వాతావరణాన్ని మరింత ఉద్రిక్తతను నింపుతాయి. ఇలాంటి అంశాలు చర్చకు వచ్చినప్పుడు తర్వాత తరచూ వివాదం చెలరేగుతుంది. అందుకే ఇలాంటి విషయాల గురించి మాట్లాడకుండా ఉండడం చాలా ముఖ్యం.

ఎల్లప్పుడూ కలిసి ఉండండి:

మీరు పనిలో ఒంటరిగా ఉంటే అది మీ పనిని కూడా ప్రభావితం చేస్తుంది. కాలానికి అనుగుణంగా కలిసి పనిచేయాలి. ఆఫీసుకి ఆలస్యంగా రావడం మానేయండి త్వరగా ఆఫీసు నుండి బయలుదేరడానికి తొందరపడకండి. మిమ్మల్ని మీరు క్రమబద్ధంగా ఉంచుకోవడం అంటే అయోమయ ప్రతికూల ప్రభావాలను నివారించడం ద్వారా, మీ పనిలో మరింత సమర్థవంతంగా ఉండేలా చూసుకోండి.

ఆఫీసులో హాయిగా ఉండండి:

మీరు ఒత్తిడితో కూడిన స్థితిలో పని చేసినప్పుడు, మీకు శారీరక సమస్యలు వస్తాయి. అందుకే ఆఫీసులో ఉన్నప్పుడు ఒత్తిడి లేకుండా హాయిగా పని చేయడం ముఖ్యం. మీరు చాలా సేపు కుర్చీపై కూర్చొని ఉంటే, మధ్యలో బ్రేక్ తీసుకోవడం మర్చిపోవద్దు. ఈ బ్రేక్ మిమ్మల్ని రిలాక్స్ చేస్తుంది. ఈ సమయంలో, మీరు ఆఫీసు పని కాకుండా కొన్ని ఇతర పనులు చేయవచ్చు.

సంగీతం వినండి:

అనేక వ్యాధుల చికిత్సలో సంగీతం చాలా సహాయపడుతుంది. మీరు మానసికంగా ఇబ్బంది పడినప్పుడు మీరు సంగీతానికి వినవచ్చు. మీ ఒత్తిడిని తగ్గించడానికి సంగీతం ఒక ప్రభావవంతమైన మార్గం. ఇయర్‌ఫోన్‌లలో మృదువైన సంగీతాన్ని వినడం ద్వారా మీరు మీ ఒత్తిడిని తగ్గించుకోవచ్చు.

కృత్రిమ స్వీటెనర్లతో ప్రమాదం

క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ ఇటీవలి ఓ పరిశోధనలో పాకింగ్ విషయాలను తెలిపింది. ఎరిథ్రిటాల్ వంటి కృత్రిమ స్వీటెనర్‌లు మానవ హృదయానికి ముప్పు అని కనుగొంది. ఎరిథ్రిటాల్ వంటి స్వీటెనర్లు ప్లేట్‌లెట్స్‌పై ప్రభావంతో రక్తం గడ్డకట్టడానికి కారణమవుతాయని కనుగొన్నారు. ఇది గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. దీనిపై పరిశోధనలు ఇంకా కొనసాగుతున్నాయి.

కృత్రిమ స్వీటెనర్ల వల్ల కలిగే ఇతర సమస్యలు ఏమిటి?

స్ట్రోక్ మరియు సంబంధిత పరిస్థితులు: కృత్రిమ స్వీటెనర్లు స్ట్రోక్ మరియు ఇతర హృదయ సంబంధ సమస్యలను పెంచు తాయని అనుమానిస్తున్నారు. బరువు పెరుగుట: కొన్ని అధ్యయనాల ప్రకారం, కృత్రిమ స్వీటెనర్లు కేలరీల వినియోగాన్ని నిర్వహించడానికి శరీర సాధారణ సామర్థ్యంతో జోక్యం చేసుకోవడం ద్వారా బరువు పెరగడానికి కారణం కావచ్చు.

మధుమేహం టైప్ 2: కృత్రిమ స్వీటెనర్లు మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి. ఇది గట్ బ్యాక్టీరియా, ఇన్సులిన్ స్థాయిలలో మార్పులతో సంబంధం కలిగి ఉండవచ్చు.

తలనొప్పి, మైగ్రేన్: కొంతమంది వ్యక్తులు స్వీటెనర్లను తిన్న తర్వాత మైగ్రేన్లు లేదా తల నొప్పిని పొందవచ్చు.

జీర్ణ సమస్యలు: కృత్రిమ స్వీటెనర్లు అధిక పరిమాణంలో వినియోగించినప్పుడు, ఉబ్బరం, గ్యాస్ మరియు డయేరియా వంటి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి.

సురక్షితమైన కృత్రిమ స్వీటెనర్ ఏది?

స్టెవియా అనే ఆకుల నుండి సేకరించిన సహజ స్వీటెనర్ ఆరోగ్యానికి మంచిది. ఇది సాధారణంగా స్వీటెనర్లకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించబడుతుంది.

కామ్రేడ్ మల్ల లేని లోటు ఎవరు తీర్చలేనిది

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి గాంధీ మార్కెట్ వర్క్ మెన్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్మిక నాయకుడు కామ్రేడ్ దివంగత మల్ల సత్యనారాయణ సంస్మరణ సభ శనివారం బెల్లం మార్కెట్ యార్డ్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో. వైసిపి యువ నాయకులు పలకా రవి, సొసైటీ సభ్యులు కామ్రేడ్ మల్ల సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు కామ్రేడ్ మల్ల సత్యనారాయణ 14 సంఘాలకు అధ్యక్షులుగా కార్మికుల కొరకు ఎంతగానో శ్రమించారని కొనియాడారు. కార్మిక వర్గానికి ఆయన లేని లోటు ఎవరు తీర్చలేరన్నారు.ఈ కార్యక్రమంలో. సొసైటీ సంఘ చైర్మన్ పెంటకోట వెంకట శివ అప్పారావు, కోశాధికారి పాలిమేర శివ అప్పారావు,మనీ డైరెక్టర్లు పులిమేర వెంకట్రావు, కాంట్రేగుల కుర్మా కొణతాల కోటేశ్వరరావు, ఏల్లా సత్యనారాయణ, పెంటకోట త్రినాథరావు, ఆడారి రమణబాబు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

పెళ్లిరోజు సందర్భంగా మజ్జిగ వితరణ

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ సినిమా హాల్ జంక్షన్ నాయుడు వెల్డింగ్ షాపు వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రంలో శనివారం పెళ్లి రోజు జరుపుకుంటున్న విజయలక్ష్మి హార్డ్వేర్ & సిమెంట్ షాప్ అధినేత గండి క్రీనివాసరావు విజయలక్ష్మి లు మజ్జిగ దన సాయం చేసి ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చలివేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

9 వ వార్డు లో ఎమ్మెల్యే చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జివిఎంసీ 9 వ వార్డు, హనుమంతువాక జంక్షన్ లో బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ చలివేంద్రం నేటి 16 రోజులు ప్రయాణికులకు, కార్మికులకు స్థానికులను చల్లని మజ్జగ పంపిణీ చేస్తున్నారు. శనివారం తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆహ్వానం మేరకు వచ్చి చలివేంద్రం వద్ద చల్లని మజ్జగ ప్రజలకు ఆయన చేతులు మీదుగా అందించారు. ఈ కార్యక్రమం లో హనుమాన్ గ్రామ సేవా సంగం అధ్యక్షులు, తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జ్ బాదరు బాలరాజు, ఆటో స్టాండ్ అధ్యక్షులు సూరిబాబు, జీకే రెడ్డి, గొలుసు పాండురంగ, జెన్సు రాజేష్, సుధాకర్, రమేష్, త్రినాద్, సురేష్, రెడ్డి, సునీల్, శివ, కేశవ, సుభాష్, పప్పు, మదన్, ఆటో స్టాండ్ సభ్యులు పాల్గొన్నారు.

క్యారియర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మార్టూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో క్యారియర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సెట్విస్ మేనేజర్ నూకరాజు మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం ఏ రకంగా అభివృద్ధి చేసుకోవచ్చు తెలియజేశారు. ఒక లక్ష్యాన్ని లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానికి సంబంధించిన గ్రంథాల ద్వారా పరిజ్ఞానాన్ని వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. అపై నిర్దేశించుకున్న లక్ష్యాన్ని బట్టి ఉద్యోగ సాధన చేయవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులకు బుక్లెట్స్ పంపిణీ చేశారు. హెచ్ఎం మాట్లాడుతూ క్యారియర్ మార్గదర్శకాలపై అవగాహన కలిగించు కున్నట్లయితే వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల సమావేశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖజిల్లా అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి సమావేశం తేది 29-04-2023న జగదాంబ వద్ద గల జిల్లా సిపియు కార్యాలయంలో జరిగింది. జెఎసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

32 మంది ప్రాణ బలిదానం, 64 గ్రామాల ప్రజలు, 24వేల ఎకరాల భూత్యాగం 64 మంది కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధుల పదవీ త్యాగాలతో వైజాగ్ స్టీల్‌ప్లాంటు సాధించబడిరది. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమందికి ఉపాధి కల్పిస్తోంది. ప్లాంటుకు కేంద్రం కేవలం 5వేల కోట్లు రూపాయాలు పెట్టుబడి పెడితే తిరిగి కేంద్రానికి 50వేల కోట్లు రూపాయాలు ఆదాయం సమకూర్చింది స్టీల్‌ప్లాంటు. ఎన్సీ., ఎన్‌టి., బిసి, మైనారిటీలు, మహిళలకు, వికలాంగులకు సామాజిక న్యాయం కల్పించింది. కోవిడ్ కాలంలో లిక్విడ్ ఆక్సిజన్ సరఫరా చేసి వేలాదిమంది ప్రాణాలను కాపాడిన సంజీవిని స్టీల్‌ప్లాంటు.

ఈ విశాఖ మణిహారాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం స్ట్రాటజిక్ సేలోపేరుతో 100శాతం అమ్మకానికి పెట్టింది. ఈ ద్రోహానికి వ్యతిరేకంగా రెండేళ్ళుకు పైగా ఉద్యమం జరుగుతోంది. అయినా ప్రజల ప్రయోజనాలకన్నా మోడీగారి అనుకూల కార్పొరేట్లు ప్రయోజనాలకే ప్రాధాన్యత నిస్తోంది. ప్లాంటును దావు దెబ్బ తీసి తన అనుయాయులకు కట్టబెట్టే కుట్ర చేస్తోంది. కీలకమైన బ్లాస్ట్‌ఫర్నేస్ 3ని మూసివేసింది. ముడిసరుకు, వర్కింగ్ క్యాపిటల్, స్వంతగనులు ఇవ్వడం లేదు. రైల్వే రేక్స్‌కు కోత పెట్టింది. ఆటంకాలు సృష్టిస్తోంది. 8,500మంది నిర్వాసితులకు ఇంతవరకు ఉద్యోగాలివ్వడం లేదు. ప్లాంటును అష్టదిగ్బందనం చేస్తోంది.

ఇప్పుడు ప్లాంటు ఉత్పత్తి ఆగకుండా నివారించేందుకని యాజమాన్యంతో ఇఒఐని ప్రతిపాదించింది. బిడ్స్‌ను ఆహ్వానించింది. వీటిలో ఎన్‌విఐడిసి, సెయిల్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలను పాల్గొనివ్వడం లేదు. దేశ, విదేశీ ప్రయివేటు సంస్థలను అనుమతిస్తోంది. ఏదో రూపంలో ప్లాంట్‌ను అమ్మడానికి మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుంది.

ఈ నేపద్యంలో మేత్రన రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకోలు చేయాలని రాష్ట్ర కార్మిక, ప్రజా సంఘాల జెఎసి పిలుపు నిచ్చింది. దీనిని విశాఖ జెఎసి స్వాగతిస్తున్నది. విశాఖ జిల్లాలో అన్ని ప్రాంతాల్లో మే 3 ఉదయం రాస్తారోకోలు నిర్వహించాలని జెఎసి ఏకగ్రీవంగా తీర్మాణించింది. విశాఖ ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్ని తరగతుల ప్రజానీకం ఇందుకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఈ సమావేశం ఎం.జగ్గునాయుడు ఛైర్మన్, పడాల రమణ వైస్ ఛైర్మన్, భాగవిల్లి నాగభూషణం వైస్ ఛైర్మన్, కె.రామ్మూర్తి కన్వీనర్, వై.మస్తానప్ప కన్వీనర్, విళ్ళా రామమోహన్‌కుమార్ కన్వీనర్, ఎన్. కనకరావు కన్వీనర్, కె.మల్లయ్య ఐఎఫ్‌టియు, ఎస్.జ్యోతీశ్వరరావు సిఐటియు, కె.సంతోష్ డివైఎఫ్ఐ, యు. నాగరాజు ఎఐఎస్ఎఫ్, వై.సత్యవతి ఐద్వా, కె.శంకరరావు ఎఐటియుసి, నాయుడు ఎస్ఎఫ్ఐ, జి.నాయినాబాబు ఎపి రైతు సంఘం, మన్నధరావు ఎఐటియుసి, ఎం.ఎస్.క్రిష్ణారావు టిఎన్‌టియుసి, ఆర్.లక్ష్మి, సిఎఫ్‌టియుఐ, డి.అప్పారావు, కె.ఈశ్వరరావు ఐఎన్‌టియుసి, వై.రాజు కెవిఎస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి వారధి....ప్రగతికి రథ సారథి

విజయనగరం: ఒకవైపు వ్యవసాయ రంగానికి ఊతమిస్తునే జిల్లాను పారిశ్రామిక ప్రగతి వైపు పరుగులు పెట్టించే ప్రాజెక్టు తారకరామ తీర్థసాగర్ జలాశయం. సుమారు 24,700 ఎకరాలకు సాగునీరు, విజయనగరం పట్టణానికి త్రాగునీరు అందించడమే కాకుండా, జిల్లా అభివృద్ధికి ఎంతో కీలకమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నీటి అవసరాలను కూడా ఈ ప్రాజెక్టు తీర్చనుంది. ఇతర పారిశ్రామిక అవసరాలకు కూడా ఈ ప్రాజెక్టు నుంచి నీటిని సరఫరా చేయనున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ రామతీర్థసాగర్ ప్రాజెక్టు పెండింగ్ పనులను రూ.194.40 కోట్లతో పూర్తి చేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. మే 3వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి ఈ పెండింగ్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

24,710 ఎకరాలకు సాగునీరు

జల యజ్ఞంలో భాగంగా 2005లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జిల్లాలోని సుమారు 24,710 ఎకరాలకు సాగునీరు అందించేందుకు, గర్ల మండలం కొండగండ్రేడు గ్రామం వద్ద చంపావతి నదిపై తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టును ప్రతిపాదించడం జరిగింది. ఈ మేరకు 19.02.2005 తేదీన ప్రభుత్వం ప్రాజెక్టును ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. దీని ద్వారా 16,538 ఎకరాల కొత్త ఆయుకట్టుకు సాగునీరు, 8,172 ఎకరాల ఆయుకట్టుకు స్థిరీకరణ జరుగుతుంది. చంపావతి నదిపై కొండగండ్రేడు గ్రామం వద్ద బ్యారేజీని నిర్మించి, అక్కడినుంచి కుమిలి గ్రామం వద్ద సుమారు 2,700 శతకోటి ఘనపుటడుగుల సామర్థ్యంతో, మూడు డైకులతో కలుపుకొని మట్టికట్టతో నిర్మించే జలాశయానికి నీటిని మళ్లించాలన్నది ప్రాజెక్టు స్వరూపము. నీటిని మళ్లించేందుకు మధ్యలో కొండను తొలిచి సొరంగాన్ని కూడా తవ్వాల్సి ఉంది. కుడి, ఎడమ కాలువల ద్వారా ఆయుకట్టుకు సాగునీరు అందనుంది.

చివరిదశకు చేరిన భూసేకరణ

సాగు, త్రాగునీటి అవసరాలు తీర్చే ఈ బహుళ ప్రయోజన ప్రాజెక్టుకు తొలుత సుమారు రూ.220.04 కోట్ల అంచనా వ్యయంతో 2005లో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వివిధ కారణాలవల్ల ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం కావడంతో అంచనా వ్యయం భారీగా పెరిగింది. దీంతో ప్రాజెక్టు వ్యయాన్ని 2015లో రూ.471.31 కోట్లకు సవరించగా, రెండో సారి 2020లో రూ. 739.90 కోట్లకు సవరించారు. ప్రాజెక్టుకు సుమారు 3,600 ఎకరాలు భూ సేకరణ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 3,454 ఎకరాల సేకరణకు ప్రతిపాదించి, 3,265 ఎకరాలను సేకరించడం జరిగింది. మరో 189 ఎకరాల భూసేకరణ ఇంకా చేపట్టాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలు కోరాడపేట, ఎ.టి.అగ్రహారం, పడాలపేట గ్రామాలకు ఇప్పటికే ఆర్ ఆర్ ప్యాకేజిని వర్తింపజేయడం జరిగింది. సారిపల్లి, నీలంరాజుపేట గ్రామాలను కూడా ప్రభావిత గ్రామాలుగా గుర్తిస్తూ ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేశారు.

భోగాపురం ఎయిర్‌పోర్టుకు 5 ఎంఎల్‌డి

ఇప్పటివరకు సుమారు 41 శాతం పనులు పూర్తికాగా, ఈ ప్రాజెక్టును 2024 డిసెంబరు నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇప్పటివరకు ప్రాజెక్టు, భూసేకరణ, పునరావాసం తదితర పనుల కోసం సుమారు రూ.284.27 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. ప్రాజెక్టు పూర్తి అయితే, పూసపాటిరేగ, భోగాపురం, డెంకాడ మండలాల్లోని 49 గ్రామాలకు చెందిన 24,710 ఎకరాలకు సాగునీరు అందుతుంది. విజయనగరం కార్పొరేషన్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు 0.48 టిఎంసి నీటిని సరఫరా చేయనున్నారు. భోగాపురంలో ప్రతిపాదిత అంతర్జాతీయ విమానాశ్రయానికి, నిర్వాసిత కాలనీలకు రోజుకు 5 ఎంఎల్‌డిల నీటిని సరఫరా చేయనున్నారు. అలాగే ఈ ప్రాంతంలో భవిష్యత్తులో వచ్చే పరిశ్రమలకు కూడా, ఈ ప్రాజెక్టు ద్వారా నీటిని సరఫరా చేయాలని నిర్ణయించారు. తద్వారా జిల్లా పారిశ్రామిక రంగానికి కూడా ఈ ప్రాజెక్టు ఎంతో ఊతమిస్తుంది. జ్యుడీషియల్ రివ్యూ అనంతరం ప్రాజెక్టు మిగిలిన పనులను రూ.194.40 కోట్లతో నిర్వహించేందుకు 26.9.2022న ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తండ్రి వైఎస్ఆర్ హయాంలో నిర్మాణం ప్రారంభమైన తారకరామ తీర్థసాగర్‌ను పూర్తి చేసేందుకు ఆయన తనయుడు శ్రీ వైఎస్ జగన్ మోహనరెడ్డి ముందుకు వచ్చి, 3 వ తేదిన శంకుస్థాపన చేయనున్నారు.

వెబ్ సిరీస్ సక్సెస్ మీట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ మరియు డిజటల్ వీడియోస్ నిర్వహణలో టీవీ టూరిజం సమర్పణ లో నాలుగేళ్లుగా దిగ్విజయంగా నిర్వహిస్తున్న సిరిసిరిమువ్వ " చిన్నారుల నాట్యరంగం. ప్రతిభ గల బాలల అంతరంగం... వెబ్ సిరీస్ షాను ప్రముఖ దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ మణి భూషణ్ గారి దర్శకత్వం లో ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులకు చిన్నపిల్లల కళానృత్య ప్రతిభను పరిచయం చేస్తూ, ఎంతోమంది చిన్నారుల నాట్య కౌశల్యాన్ని నలుదిక్కుల చేరేటట్టు చేస్తూ, వారి ప్రజ్ఞ ను పదిమందికి తెలిసేలా ప్రచారం కల్పిస్తూ, సాగిస్తున్న ఈ కార్యక్రమం స్థానిక అడ్మిన్ ఆఫీస్ లో ఉగాది రోజు అనగా ఏప్రిల్ 29 న ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భంగా వెబ్ సిరీస్ సక్సెస్ మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా దర్శకుడు మణి భూషణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క డాన్స్ చేసే చిన్నారులకు ఈ వెబ్ సిరీస్ షా లో పాల్గొనే అవకాశం ఉంది. మీ పిల్లలు డాన్స్ లో ప్రావీణ్యత ఉంటె అది ఏదైనా కూచిపూడి , భరతనాట్యం , వెస్టర్న్ డాన్స్ , సినిమాపాటలు డాన్స్ వంటి నృత్య కళాకారులైన ఈ ప్రోగ్రాం ద్వారా వారి ప్రతిభను ప్రపంచానికి పరిచయం చెయ్యవచ్చు కావున ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వెంటనే మీ పేరు నమోదు చేసుకోవడానికి 9848418582 ద్వార ఉచిత సమాచారం పొందవచ్చు అని దర్శకుడు మణి భూషణ్ తెలియజేసారు . నాలుగేళ్ళ క్రితం ఈ షో బ్రోచర్ విడుదల చేసి ఆశిస్సులు అందించిన ప్రముఖ సినిమాటోగ్రఫీ దర్శకుడు మరియు సినీ దర్శకుడు కళ్ళు రఘు గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు . అందరికి ప్రపంచ నాట్య దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు . ఈ కార్యక్రమం లో సీతాఓ సీత రామ స్వామి, హీరో నిర్మాత ఆదిత్యభూషణ్ , ఎడిటర్ సిరజభూషణ్ , కెమెరా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బడి వేపు ఒక అడుగు!



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో వార్షిక పరీక్షలు ముగిసి, వేసవి సెలవులు ప్రారంభం సందర్భంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో కలిసి బడివైపు ఒక అడుగు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు చాలా ఉత్సాహంగా పాల్గొని, విద్యార్థులతో, ఉపాధ్యాయులతో తమ యొక్క భావాలు పంచుకున్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి సత్ప్రవర్తన కలిగి ఉన్నప్పుడే, ఏ విషయంలో అయినా,ఏ రంగంలో అయినా రాణించగలుగుతాడని, సమాజంలో ఉన్నతంగా ఎదగాలంటే క్రమశిక్షణ చాలా అవసరమని, విద్యార్థులు తమకున్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి పౌరులుగా ఎదగాలని ఆశిస్తున్నానని అన్నారు. తల్లిదండ్రులు కమిటీ చైర్మన్ కర్రి గంగాధర్ మాట్లాడుతూ "విద్యార్థులు విద్యుతపాటు క్రీడా సాంస్కృతిక సాహిత్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నప్పుడు అనేక విషయాలను గ్రహిస్తారని, తద్వారా భవిష్యత్తులో వచ్చే అనేక సమస్యలకు వారే పరిష్కారం వెతికి, ధైర్యంగా ఎదురుకొనే శక్తిని సంపాదిస్తారని, ఈ విషయంలో గురుకుల పాఠశాల బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లవాడు ఏం చేస్తున్నాడు? ఎలా చదువుతున్నాడు? అనే విషయాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తల్లిదండ్రుల కమిటీ సమావేశానికి తప్పకుండా రావాలని కోరడం జరిగింది.అలాగే విద్యార్థులు కూడా గురుకులంలో మధురమైన క్షణాలు అనే శీర్షికపై ఈ సంవత్సరం గురుకులంలో జరిగిన వివిధ క్రీడా, సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొని తాము సాధించిన విజయాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులకు వివిధ రకాల క్రీడా కార్యక్రమాల నిర్వహించి, వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో హిందీ అధ్యాపకుడు మహేంద్ర నాథ్ పట్నాయక్, తెలుగు అధ్యాపకురాలు కమల, వ్యాయామ ఉపాధ్యాయుడు మదన్మోహన్ మరియు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

లీడ్స్ కనెక్ట్, ఇక్రిశాట్ అవగాహన ఒప్పందం - వ్యవసాయంలో స్థిరమైన వృద్ధే లక్ష్యం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వ్యవసాయ అంతరాలను తొలగించడం, ఉత్పత్తులను సరైన మార్కెట్లు కల్పించడం, ఫిన్టెక్ మద్దతు అందించడమే లక్ష్యంగా లీడ్స్ కనెక్ట్ సర్వీసెస్, అగ్రిబిజినెస్ అండ్ ఇన్నోవేషన్ ప్లాట్‌ఫారమ్ ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది సెమీ-ఎరిడ్ ట్రాపిక్స్ (ఎఫ్ఎ-ఇక్రిశాట్) తో ఎంవోయు చేసుకున్నాయి. హైదరాబాదులోని ఇక్రిశాట్లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో లీడ్స్ కనెక్ట్ సర్వీసెస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నవనీత్ రవికర్ మాట్లాడుతూ రైతు ఉత్పత్తి సంస్థలకు (ఎఫ్పీవో) మార్కెటింగ్ వ్యూహాలపై అవగాహన కల్పించామన్నారు.

ఇక్రిశాట్లోని గ్లోబల్ రిసెర్చ్ ప్రోగ్రామ్ ఎనేబుల్ సిస్టమ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్‌కు డైరెక్టర్‌గా మార్చి 2022లో చేరిన ఘనా పౌరుడైన విక్టర్ అఫారి సెపాతో అవగాహన ఒప్పందంపై సంతకం చేశామన్నారు. మిరప, పప్పులు, పసుపు విలువ గొలుసుపై ఇప్పటికే పని చేస్తున్న లీడ్స్ కనెక్ట్, ఈ ఎంవోయూ వ్యవసాయ-విలువ గొలుసులోని అగాధాలను మూసివేయడానికి లీడ్స్ కనెక్ట్ సర్వీసెస్‌తో సహకరించడానికి సీబీబీవీ, ఎఫ్పీవో లు (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్) పాన్ ఇండియా కోసం కొత్త మార్గాలను మరింత తెరుస్తుందన్నారు. రైతుల అవసరాలు, వారి ఉత్పత్తులకు మంచి ధరను అందించడం ద్వారా సంఘాలను బలోపేతం చేయడం ఆర్థిక వృద్ధిని ప్రేరేపించడం ముఖ్యమన్నారు. ఇక్రిశాట్తో ఈ సహకారం ఆఫ్రికాలో వ్యవసాయ సమాజ అభ్యున్నతి కోసం పని చేసే సామర్థ్యాన్ని అన్‌లాక్ చేస్తుందని తెలిపారు.

అగ్రిటెక్ కంపెనీ తన గేమ్-చేంజింగ్ AGRANI యాప్‌ను కూడా ప్రారంభించిందన్నారు. ఇక్రిశాట్ అనేది ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో గ్రామీణాభివృద్ధి కోసం వ్యవసాయ పరిశోధనలను నిర్వహించే ఒక లాభాపేక్షలేని సంస్థ అన్నారు. ఇది వ్యవసాయ సమాజంలో అవగాహన కల్పించడానికి పర్యటనలు, సెమినార్లు, నాలెడ్జ్ సెషన్‌లను కూడా నిర్వహిస్తుందని తెలిపారు.

నేటితో ఆస్తి పన్ను రాయితీ గడువు పూర్తి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నేటితో రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఆస్తి పన్ను రాయితీ గడువు పూర్తవుతుందని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ శనివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ మాసం 30వ తేదీలోగా ఆస్తి పన్ను ఏక మొత్తంలో చెల్లించిన యెడల 5 శాతం రాయితీ కల్పించిందని, దీని గడువు నేటితో ముగిస్తుందని, కావున 2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క ఆస్తి పన్ను పూర్తిగా చెల్లించి ఐదు శాతం రాయితీ పొందగలరని కమిషనర్ తెలిపారు. ఏప్రిల్ 30వ తేదీ ఆదివారం అయినప్పటికీ ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని జోన్ల కార్యాలయంలోని గల సేకరణ కేంద్రాలు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తాయని, కావున ఆస్తి పన్ను చెల్లింపు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఐదు శాతం రాయితీ పొందడంతో పాటు నగరాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్.బి.కే యూనిట్‌గా ఈ క్రాప్ నమోదు

విజయనగరం: రైతులు సాగు చేస్తున్న భూమిని వర్గీకరించుకొని కోర్టు కేసులు ఉన్నవి తప్ప మిగిలినవన్నీ ఈ క్రాప్ నమోదు చేయాలని రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఈనామ్ భూముల్లో పండించినా, దేవాదాయ , డి పారం భూముల్లో పండించినా పంట ఉంటె ఈ క్రాప్ నమోదు కావాలని, రైతు పేరుకు ఎదురుగా పండించే భూమి వివరాలను నమోదు చేయాలనీ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం ఏ ఏ బి అధ్యక్షులు వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా మంత్రి హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ రెండు గ్రామాల సరిహద్దుల్లో ఉన్న భూముల ఈ క్రాప్ చేయవలసి వస్తే సచివాలయ పరిధిని కాకుండా ఆర్.బి.కే పరిధిని పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. ఆర్.బి.కే పరిధి లో చెల్లింపులన్నీ ఆన్లైన్ లోనే జరగాలని తెలిపారు. సీజన్ ప్రారంభానికి ముందే ఎరువులు, విత్తనాలను పోసెషన్ చేసుకోవాలని ఆదేశించారు. సరఫరా లో ఎలాంటి తేడాలు జరగకుండా సక్రమంగా జరిగేలా పర్యవేక్షించడానికి ఒక టాస్క్ ఫోర్సు కమిటీ లను ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కు సూచించారు.

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ జలాశయాల్లో ఉన్న నీటి నిల్వల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తోటపల్లి వద్ద ప్రస్తుతం 450 క్యూసెక్కుల ఇన్ఫ్లో ఉందని ఈ ఈ రామచంద్ర రావు వివరించారు. ఆంధ్ర, తాటిపూడి లో కూడా 50 శాతం నీటి నిల్వలే ప్రస్తుతం ఉన్నాయని ఈ ఈ లు తెలిపారు. జూన్ మొదటి వారం లో నీటిని విడుదల చేసేందుకు సిద్ధంగా ఉండాలని చైర్మన్ ఆదేశించారు. చివ్వరి భూములకు నీరు అందడం ఆలశ్యం కాకూడదని , నీటి విడుదలకు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని అన్నారు.

ఆనంతరం పాటు పరిశ్రమ శాఖ వారు ముద్రించిన పట్టును పెంచుదాం పోస్టర్ ను మంత్రి వర్యులు ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్ , ఎం.ఎల్.సి లు ఇందుకూరి రఘురాజు, డా. సురేష్ బాబు, డి.సి.ఎం..ఎస్. చైర్మన్ డా. భానా అవానపు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జే.సి మయూర్ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామా రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ మీనా కుమారి, మార్కెట్ డి.ఎం విమల, ఏ ఏ బి సభ్యులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వేసవి తరగతుల పోస్టర్ ఆవిష్కరణ

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): సహృదయ మిత్రమండలి ఆధ్వర్యంలో వేసవి సెలవులలో నిర్వహించే ఉచిత శిక్షణ తరగతుల పోస్టర్లు పిఠాపురం మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులందరూ ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 2021 నుండి గత 22 సంవత్సరాలుగా ఈ ఉచిత వేసవి శిక్షణ తరగతులు నిర్వహించుచున్న సహృదయ మిత్రమండలి సభ్యులను అభినందించారు. మిత్రమండలి అధ్యక్షులు లోట శ్రీనివాసు మాట్లాడుతూ మే ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు పిఠాపురం పాత బస్టాండ్ వద్ద గల శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటలకు ఈ శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని తెలియజేశారు. సోషల్ వెల్ఫేర్ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ అప్పారావు మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులలో స్పోకెన్ ఇంగ్లీష్ , కమ్యూనికేషన్స్ స్కిల్స్, రైటింగ్ స్కిల్స్, క్రియేటివ్ ఆర్ట్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో శిక్షణ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ మునిసిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, చిన్నారి సతీష్, పాతుల శ్రీనివాసు, వేణు, కామరాజు, . సరస్వతీ రాజు తదితరులు పాల్గొన్నారు.

Sugar Free Fitearly | సడిపయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారస్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిశితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశములు యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను తృటితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా బయిటపడగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఎంపీ, బీఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.

మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.

అందరూ ఆరోగ్యంగా ఉండండి.

జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488